ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

**పాత్రికేయులు కావలెను**

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా రిపబ్లిక్

తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.

ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -259 | పేజీలు - 12 వెల - 03/- | శుక్రవారం 02 జనవరి 2026

# ఫాస్టాగ్‌లపై వాహనదారులకు భారీ ఊరట

**కార్లు, జీపులు, వ్యాన్ల ఫాస్టాగ్‌లకు కేవైసీ ప్రక్రియను రద్దు చేసిన ఎన్ హెచ్ఏఐ**

**ఫిబ్రవరి 1నుంచి అమల్లోకి రానున్న కొత్త నిబంధనలు**

**ఫిర్యాదులు వస్తే తప్ప పాత ఫాస్టాగ్‌లకు కూడా కేవైవీ అవసరం లేదన్న సంస్థ**

**యాక్టివేషన్‌కు ముందే వాహన్ డేటాబేస్‌తో వివరాల వెరిఫికేషన్**

**ఫాస్టాగ్ జారీ చేసే బ్యాంకులకే పూర్తిస్థాయి ధృవీకరణ బాధ్యత**




**న్యూఢిల్లీ, జనవరి01,(రిపబ్లిక్ న్యూస్)::** జాతీయ రహదారులపై ప్రయాణించే వాహనదారులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కార్లు, జీపులు, వ్యాన్‌లకు సంబంధించిన ఫాస్టాగ్‌ల కోసం 'నో యువర్ వెహికల్' ప్రక్రియను రద్దు చేస్తున్నట్లు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ గురువారం ప్రకటించింది. మిగతా 2లో...

# రికార్డు స్థాయిలో జీఎస్టీ ఆదాయం

**2025 డిసెంబరులో రూ.1.74 లక్షల కోట్ల జీఎస్టీ వసూళ్లు**


**2024 డిసెంబరుతో పోలిస్తే 6.1 శాతం వృద్ధి నమోదు**

**పన్ను రేట్ల తగ్గింపు ఉన్నప్పటికీ పెరిగిన వసూళ్లు**

**ఫిబ్రవరి 1 నుంచి పొగాకు ఉత్పత్తులపై కొత్త పన్నుల విధానం**




**న్యూఢిల్లీ, జనవరి01,(రిపబ్లిక్ న్యూస్)::** దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతిని సూచిస్తూ వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు మరోసారి ఆశాజనకమైన వృద్ధిని నమోదు చేశాయి. 2025 డిసెంబరు నెలలో జీఎస్టీ ద్వారా ప్రభుత్వానికి రూ. 1,74,550 కోట్ల ఆదాయం సమకూరినట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గురువారం విడుదల చేసిన అధికారిక గణాంకాలు వెల్లడించాయి. మిగతా 2లో...



# నేటి నుంచి కొత్త పాస్ బుక్స్

**ప్రైవేట్ పట్టా భూములను జాబితా నుంచి పూర్తిగా తొలగిస్తూ మంత్రి అనగాని తొలి సంతకం**

**మాజీ సైనికులు, స్వాతంత్ర్య సమరయోధుల భూములకు కూడా విముక్తి**

**జనవరి 2 నుంచి కొత్త పాస్‌బుక్‌ల పంపిణీకి శ్రీకారం**

**భూ అక్రమాల నివారణకు ప్రత్యేక యాప్ తీసుకొస్తామని ప్రభుత్వం ప్రకటన**

విజయవాడ **జనవరి01,(రిపబ్లిక్ న్యూస్)::** ఆంధ్రప్రదేశ్‌లోని రైతులు, భూయజమానులకు కూటమి ప్రభుత్వం నూతన సంవత్సరంలో కీలకమైన శుభవార్త అందించింది. రాష్ట్రంలో రిజిస్ట్రేషన్లకు తీవ్ర ఆటంకంగా మారిన 22ఏ నిషిద్ధ జాబితా నుంచి 5 రకాల భూములను తొలగిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ గురువారం తన శాఖలో తొలి సంతకం చేశారు. మంత్రి ఆదేశాల ప్రకారం, ప్రైవేట్ పట్టా భూములను 22ఏ జాబితా నుంచి సంపూర్ణంగా తొలగించారు. ఈ భూములకు సంబంధించి ఎవరైనా దరఖాస్తు చేసినామిగతా 2లో...



# వందేభారత్ స్లీపర్ రైలు సిద్ధం

**గువాహటి - కోల్‌కతా మధ్య తొలి రైలు**

**రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడి**



**న్యూఢిల్లీ, జనవరి01,(రిపబ్లిక్ న్యూస్)::** వందేభారత్ రైలు స్లీపర్ కోచ్‌లో ప్రయాణించాలన్న ప్రయాణికుల కోరిక త్వరలో తీరనుంది. వందే భారత్ స్లీపర్ కోచ్‌లతో కూడిన రైలును ప్రధాని మోదీ చేతుల మీదుగా తర్వలో ప్రారంభించనున్నట్లు రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ట్రైల్ రన్, ఇతర పరీక్షలు అన్నీ పూర్తయ్యాయని తొలి స్లీపర్ రైలును గువాహటి–కోల్‌కతా మధ్య నడపనున్నామని ఆయన వివరించారు. మిగతా 2లో...



# పిల్లలను పెంచలేక..

**నంద్యాల జిల్లాలో ముగ్గురు పిల్లలకు విషమిచ్చి తండ్రి ఆత్మహత్య**

**భార్య మరణంతో మనస్తాపం..**

**పిల్లలను పెంచలేక అఘాయిత్యం**

**శీతల పానీయంలో పురుగుల మందు కలిపి ఇచ్చినట్లు అనుమానం**

# రాజకీయ ప్రయోజనాల కోసమే కేసీఆర్ జలవివాదం

**గత ప్రభుత్వం తెలంగాణకు 34 శాతం వాటాకే అంగీకరించి అన్యాయం చేసిందని ఆరోపణ**

**కేసీఆర్, హరీశ్‌ల సంతకాలు తెలంగాణ పాలిట మరణ శాసనం అన్న రేవంత్**

**'నీళ్లు-నిజాలు' పేరుతో ప్రజాభవన్‌లో కాంగ్రెస్ నేతలకు అవగాహన కార్యక్రమం**



హైదరాబాద్, **జనవరి01,(రిపబ్లిక్ న్యూస్)::** తెలంగాణ నీటి హక్కుల విషయంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన వైఖరిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాజకీయ ఉనికిని కాపాడుకోవడం కోసమే మాజీ సీఎం కేసీఆర్ ఇప్పుడు జల వివాదాలను మళ్లీ తెరపైకి తెచ్చి, రెండు రాష్ట్రాల మధ్య భావోద్వేగాలను రెచ్చగొడుతున్నారనిమిగతా 2లో...

# రెండేళ్లు గడిచినా హామీల అమలుపై నిర్లక్ష్యం

**కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపాటు**

**బీఆర్ఎస్ డైరీని ఆవిష్కరించిన కేటీఆర్**



హైదరాబాద్, **జనవరి01,(రిపబ్లిక్ న్యూస్)::** క్యాలెండర్లు మారుతున్నాయే తప్ప, కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎన్నో ఆశలతో ఓటేసిన ప్రజల జీవితాల్లో మాత్రం ఎలాంటి సానుకూల మార్పు రాలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. మిగతా 2లో...

# ఓటర్ల జాబితా తనిఖీకి ఏఐ వాడాలి

**ఎన్నికల సంస్కరణలపై ఈసీతో జనసేన ప్రతినిధుల భేటీ**

**ఢిల్లీలో ప్రధాన ఎన్నికల కమిషనర్‌తో చర్చలు**

**పార్టీల నుంచి సూచనలు స్వీకరిస్తున్న ఎన్నికల సంఘం**

**గతంలో పలు సూచనలు చేసిన టీడీపీ**




ఓటర్ల జాబితా తనిఖీకి ఏఐ వాడాలని టీడీపీ ప్రతిపాదన దేశంలో ఎన్నికల ప్రక్రియను మరింత పటిష్టం చేసే లక్ష్యంతో భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) రాజకీయ పార్టీలతో జరుపుతున్న సంప్రదింపుల ప్రక్రియ కొనసాగుతోంది. ఇందులో భాగంగా, గురువారం జనసేన పార్టీ ప్రతినిధుల బృందంమిగతా 2లో...

# కూటమి ప్రభుత్వంపై కెసిఆర్ అక్కసు

**చంద్రబాబును అంతా అభినందిస్తే తట్టుకోలేరా**

**కెసిఆర్, జగన్‌ల తీరుపై మండిపడ్డ మంత్రి ఆనం**


నెల్లూరు **జనవరి01,(రిపబ్లిక్ న్యూస్)::** కూటమి ప్రభుత్వం రాకతో రామరాజ్యం ఆరంభమైందని... ఎవరూ అడ్డుకోలేరని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వంపై కేసీఆర్ విమర్శలు చేయడం బాధేసిందన్నారు. చంద్రబాబు స్టేట్స్‌మెన్ అని ప్రపంచమంతా కీర్తిస్తుందని.. కేసీఆర్‌కు నచ్చితే ఎంత? నచ్చకుంటే ఎంత? అంటూ మంత్రి వ్యాఖ్యలు చేశారు.



మిగతా 2లో...

# తాగారు.. ఊగారు!

**కొత్త సంవత్సరం సందర్భంగా మందేసి చిందేసిన భారతీయ యువత**



# పిల్లలను పెంచలేక..

## నంద్యాల జిల్లాలో ముగ్గురు పిల్లలకు విషమిచ్చి తండ్రి ఆత్మహత్య

నంద్యాల **జనవరి01,(రిపబ్లిక్ న్యూస్)::** ఏపీలోని నంద్యాల జిల్లాలో గుండెలు పిండేసే విషాద ఘటన చోటుచేసుకుంది. కన్నబిడ్డలను కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన తండ్రే.. వారి ప్రాణాలను తీసి, తాను కూడా ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఉయ్యాలవాడ మండలం తుడుమలదిన్నె గ్రామంలో ఈ దారుణం జరిగింది. గ్రామానికి చెందిన వేములపాటి సురేంద్ర (35)



తన ముగ్గురు పిల్లలకు విషం ఇచ్చి చంపి, అనంతరం తాను ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం నాడు సురేంద్రతో పాటు పిల్లలు కావ్యశ్రీ (7), జ్ఞానేశ్వరి (4), సూర్య గగన్ (2) మృతదేహాలను ఇంట్లో గుర్తించారు. పిల్లలకు కూల్‌డ్రింక్‌లో పురుగుల మందు కలిపి తాగించి, వారు చనిపోయాక సురేంద్ర ఉరివేసుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. సురేంద్ర భార్య మహేశ్వరి అనారోగ్య కారణాలతో 2025 ఆగస్టు 16న ఆత్మహత్య చేసుకుంది. అప్పటి నుంచి పిల్లల ఆలనాపాలనా సురేంద్ర చూసుకుంటున్నాడు.నిర్మాణ పనులకు వెళ్లే సురేంద్ర.. భార్య మరణంతో తీవ్ర మనస్తాపానికి గురయ్యాడు. దీనికి తోడు ఆర్థిక ఇబ్బందులు, పిల్లలను ఒంటరిగా పెంచలేకపోవడం, మద్యానికి బానిస కావడం వంటి కారణాలతో తీవ్ర ఒత్తిడికి లోనయ్యాడు. ఈ క్రమంలోనే మద్యం మత్తులో ఈ ఘాతుకానికి పాల్పడి ఉంటాడని స్థానికులు, పోలీసులు భావిస్తున్నారు. పోలీసులు ఘటనా స్థలంలో ఆహారం, కూల్‌డ్రింక్ శాంపిల్స్‌ను సేకరించి ల్యాబ్‌కు పంపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# నేటి నుంచి కొత్త పాస్ బుక్స్

(మొదటి పేజీ తరువాయి)

లేదా చేయకపోయినా, అధికారులే సుమోటోగా చర్యలు తీసుకుని జాబితా నుంచి తొలగించాలని స్పష్టం చేశారు. అదేవిధంగా, సరైన పత్రాలు ఉన్న మాజీ, ప్రస్తుత సైనిక ఉద్యోగుల భూములతో పాటు స్వాతంత్ర్య సమరయోధుల భూములను కూడా ఈ నిషిద్ధ జాబితా నుంచి మినహాయించాలని ఆదేశాలు జారీ చేశారు. మిగిలిన భూములపై త్వరలోనే మంత్రివర్గ ఉపసంఘం (జీవోఎం)లో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ, భూ యజమానుల హక్కులను కాపాడటమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని అన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుతున్నామని వివరించారు. ఫ్రీహోల్డ్ భూములపై రెండు నెలల్లో సానుకూల నిర్ణయం తీసుకుంటామని, ఫిబ్రవరి నుంచి దీని అమలు ప్రారంభమవుతుందని హామీ ఇచ్చారు. జనవరి 2 నుంచి ఇంటింటికీ వెళ్లి రైతులకు కొత్త పాస్‌బుక్‌లు అందజేయనున్నట్లు ప్రకటించారు. భూ అక్రమాలను అరికట్టేందుకు ఆధార్‌తో సర్వే నంబర్‌ను అనుసంధానం చేసే ప్రక్రియ కొనసాగుతోందని, దీని కోసం ప్రత్యేక యాప్‌ను కూడా తీసుకువస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. భూ వివాదాల్లో తప్పు చేసిన అధికారులపై కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది రైతులకు, భూ యజమానులకు పెద్ద ఊరట లభించనుంది. భూ లావాదేవీలు ఇకపై సులభతరం అవుతాయని అంచనా వేస్తున్నారు.

# కూటమి ప్రభుత్వంపై కెసిఆర్ అక్కసు

(మొదటి పేజీ తరువాయి)

గురువారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. అలాగే దుర్మార్గమైన పనులతో, నిస్సిగ్గుగా కూటమి ప్రభుత్వంపై బురదజల్లే ప్రతిపక్షం ఉండటం దురదృష్టకరమని మండిపడ్డారు. నాలుగున్నర దశాబ్దాలుగా ప్రత్యక్ష రాజకీయాల్లో కొనసాగుతున్నామని అన్నారు. 2025లో కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందించిందని.. ప్రభుత్వంలో తానూ భాగస్వామిగా ఉండటం ఆనందాన్ని ఇచ్చిందన్నారు. నిన్న ఏడాది చివరి రోజు ఆనందంగా గడిచిపోయిందని... చివరి రోజు కూడా మెరుగైన సేవలు అందించామని చెప్పారు. కొందరు నేతలు, అధినాయకులు సోషల్ మీడియాని అడ్డుపెట్టుకుని ప్రభుత్వంపై బురద జల్లాలని చూశారని మండిపడ్డారు. కొత్త సంవత్సరంలో కూడా ప్రజలకు మెరుగైన పాలన అందుతుందని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అమ్మ ఒడి ద్వారా రూ.10,090 కోట్లు పంపిణీ జరిగిందన్నారు. స్త్రీశక్తి పథకం కింద మహిళల ఉచిత బస్సు ప్రయాణాలకి రూ.వెయ్యి కోట్లకి పైగా ప్రభుత్వం ఖర్చు చేసిందని తెలిపారు.అన్నదాత సుఖీభవ పథకం కింద రూ.46 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6310 కోట్లు జమ చేసిందన్నారు. అలాగే దీపం పథకం - 2 ద్వారా 2 కోట్ల గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇచ్చామని.. ఇందుకోసం ప్రభుత్వం రూ.2684 కోట్లు వెచ్చించిందని తెలిపారు. ఎన్‌టీఆర్ భరోసా ఫించన్లకు గత ఏడాది రూ.33 వేల కోట్లు పంపిణీ చేసిందన్నారు. అన్నా క్యాంటీన్లని గత ప్రభుత్వం రద్దు చేసిందని.. పేద, నిరుపేదలకి ఆహారం లేకుండా చేశారన్ి÷ర్ అయ్యారు. అన్నా క్యాంటీన్ల ద్వారా 4 కోట్ల మందికి భోజనాలు అందాయని.. త్వరలో గ్రామాల్లోనూ అన్నా క్యాంటీన్లు ప్రారంభిస్తామని మంత్రి వెల్లడించారు.

# వందేభారత్ స్లీపర్ రైలు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

'చాన్నాళ్లుగా కొత్త జనరేషన్ వందేభారత్ రైళ్ల కోసం ప్రయాణికుల నుంచి డిమాండ్ ఉంది. భారతీయ రైల్వేలో వందేభారత్ చైర్ కార్ రైళ్లతో కొత్త శకం ఆరంభమైంది. ఈ రైళ్లను ప్రజలు కూడా బాగా ఆదరిస్తున్నారు. వేలాది కిలోమీటర్ల దూరం ప్రయాణించే వారిని దృష్టిలో పెట్టుకుని స్లీపర్ కోచ్‌లతో కూడిన వందేభారత్ రైళ్లను రూపొందించాం. అధునాతన భద్రతా ప్రమాణాలతో అంతర్జాతీయ స్థాయి స్లీపర్ కోచ్‌లతో ఈ రైళ్లను సిద్ధం చేశాం' అని వైష్ణవ్ ఢిల్లీలో విలేకరులకు వివరించారు. టికెట్ ధరలు కూడా మధ్యతరగతి ప్రయాణికులను దృష్టిలో పెట్టుకుని నిర్ణయిస్తున్నామని తెలిపారు. గువాహటి-హౌరా మధ్య ప్రయాణానికి 3ఏసీ టికెట్ ధర రూ.2300గా ఉండొచ్చని తెలిపారు. దేశంలో తొలి బుల్లెట్ రైలు ట్రైల్ రన్‌ను 2027 ఆగస్టు 15న నిర్వహిస్తామని వెల్లడించారు. ముందుగా సూరత్-బిలిమోరా మార్గంలో బుల్లెట్ రైలు సిద్ధమవుతుందని ఆయన పేర్కొన్నారు.

# గవర్నర్ నజీర్‌కు పలువురు శుభాకాంక్షలు

విజయవాడ **జనవరి01,(రిపబ్లిక్ న్యూస్)::** ఆంధ్రప్రదేశ్ లోక్‌భవన్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. దర్బార్ హాల్‌లో జరిగిన వేడుకల్లో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, సమీరా నజీర్ దంపతులు కేక్ కట్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) విజయానంద్ దంపతులు.. గవర్నర్ దంపతులకు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. లోక్ భవన్ అధికారులు, సిబ్బంది ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా పలువురు గవర్నర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.



# రికార్డు స్థాయిలో జీఎస్టీ ఆదాయం

(మొదటి పేజీ తరువాయి)

2024 డిసెంబరులో నమోదైన రూ.1,64,556 కోట్లతో పోలిస్తే ఇది 6.1 శాతం అధికం కావడం గమనార్హం. పండుగల సీజన్ తర్వాత కూడా దేశంలో ఆర్థిక కార్యకలాపాలు బలంగా కొనసాగుతున్నాయనడానికి ఈ గణాంకాలు నిదర్శనంగా నిలుస్తున్నాయి.డిసెంబర్ నెల వసూళ్లలో సెంట్రల్ జీఎస్టీ (జ+రూ) వాటా రూ.34,289 కోట్లు కాగా, స్టేట్ జీఎస్టీ (రా+రూ) వాటా రూ.41,368 కోట్లుగా ఉంది. ఇక ఇంటిగ్రేటెడ్ జీఎస్టీ (×+రూ) ద్వారా అత్యధికంగా రూ.98,894 కోట్లు వసూలయ్యాయి. రుణ బకాయిల చెల్లింపుల కోసం తాత్కాలికంగా కొనసాగిస్తున్న జీఎస్టీ పరిహార సెస్ రూపంలో ప్రభుత్వానికి మరో రూ.4,551 కోట్లు అందాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు ఈ సెస్ ద్వారా మొత్తం రూ.88,385 కోట్లు వసూలయ్యాయి. మరోవైపు, డిసెంబరులో జీఎస్టీ రిఫండుల రూపంలో రూ.28,980 కోట్లను ప్రభుత్వం వెనక్కి చెల్లించింది. కొన్ని విలాసవంతమైన వస్తువులపై 40 శాతం వంటి కొత్త పన్నుల శ్లాబులు ప్రవేశపెట్టినప్పటికీ, పొగాకు, పాన్ మసాలా వంటి వాటిపై సెస్ కొనసాగుతోంది. సెప్టెంబర్ 22 నుంచి కొన్ని వస్తువులపై పన్ను రేట్లు తగ్గించినప్పటికీ, వినియోగదారుల నుంచి డిమాండ్ పెరగడం వల్ల వసూళ్లు పెరగడం విశేషం.పొగాకు ఉత్పత్తులపై కొత్త పన్నుల విధానంఇదే సమయంలో, పొగాకు ఉత్పత్తులపై కొత్త పన్నుల విధానాన్ని అమలు చేసేందుకు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ గురువారం పలు నోటిఫికేషన్లు జారీ చేసింది. ఈ కొత్త నిబంధనలు 2026 ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి రానున్నాయి. ఇటీవలి పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో ఆమోదం పొందిన సెంట్రల్ ఎక్సైజ్ (సవరణ) చట్టం-2025 ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. ఈ చట్టం పొగాకు ఉత్పత్తులపై కొత్త ఎక్సైజ్ సుంకం రేట్లను నిర్దేశిస్తుంది. దీనితో పాటు, పాన్ మసాలా తయారీపై సెస్ విధించే హెల్త్ సెక్యూరిటీ సే నేషనల్ సెక్యూరిటీ యాక్ట్, 2025 కూడా అదే తేదీ నుంచి అమల్లోకి రానుంది.

# ఫాస్టాగ్‌లపై వాహనదారులకు భారీ ఊరట

(మొదటి పేజీ తరువాయి)

ఈ కొత్త నిబంధన ఫిబ్రవరి 1 నుంచి అమల్లోకి రానుంది. ఈ నిర?యంతో లక్షలాది మంది వాహనదారులకు పెద్ద ఊరట లభించనుంది.ఫాస్టాగ్ యాక్టివేట్ అయిన తర్వాత కేవైవీ పేరుతో ఎదురవుతున్న ఇబ్బందులు, జాప్యాన్ని నివారించేందుకే ఈ సంస్కరణ తీసుకొచ్చినట్లు రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. వాహనానికి సంబంధించిన సరైన పత్రాలు ఉన్నప్పటికీ, కేవైవీ అప్‌డేట్ కాలేదన్న కారణంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారని, తాజా నిర?యంతో ఆ సమస్యలు తొలగిపోతాయని పేర్కొంది.కొత్త ఫాస్టాగ్‌లకే కాకుండా, ఇప్పటికే జారీ చేసిన ఫాస్టాగ్‌లకు కూడా ఈ మినహాయింపు వర్తిస్తుంది. అయితే, ఫాస్టాగ్ దుర్వినియోగం, తప్పుగా జారీ చేయడం వంటి నిర్దిష్ట ఫిర్యాదులు వచ్చినప్పుడు మాత్రమే కేవైవీ అవసరమవుతుందని స్పష్టం చేసింది. ఎలాంటి ఫిర్యాదులు లేని పాత ఫాస్టాగ్‌లకు కేవైవీ తప్పనిసరి కాదు.వినియోగదారులకు ప్రక్రియను సులభతరం చేస్తూనే, వ్యవస్థలో పారదర్శకత, కచ్చితత్వాన్ని పెంచేందుకు చర్యలు చేపట్టింది. ఇకపై ఫాస్టాగ్ యాక్టివేషన్‌కు ముందే వాహన్ డేటాబేస్ నుంచి వాహన వివరాలను ధ ృవీకరించుకోవాలని బ్యాంకులకు కఠిన నిబంధనలు విధించింది. ఒకవేళ వాహన్ పోర్టల్‌లో వివరాలు లేకపోతే, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ ద్వారా సరిచూసుకున్న తర్వాతే ఫాస్టాగ్‌ను యాక్టివేట్ చేయాల్సి ఉంటుంది. ఆన్‌లైన్‌లో విక్రయించే ఫాస్టాగ్‌లకు కూడా ఇదే నిబంధన వర్తిస్తుంది. ఈ మార్పులతో వెరిఫికేషన్ బాధ్యత పూర్తిగా బ్యాంకులపైనే ఉంటుందని, వినియోగదారులకు ఇబ్బందులు లేని ప్రయాణ అనుభవాన్ని అందించడమే లక్ష్యమని తెలిపింది.

# రెండేళ్లు గడిచినా హామీల అమలుపై నిర్లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

గత రెండు సంవత్సరాలుగా రాష్ట్రం అభివృద్ధి వైపు కాదు, తిరోగమనం వైపు ప్రయాణిస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ భవన్‌లో భారత రాష్ట్ర సమితి నూతన సంవత్సర డైరీని కెటిఆర్ ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ప్రజలకు, భారతదేశ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ 2026 నూతన సంవత్సర సందర్భంగా భావోద్వేగభరిత ప్రసంగం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు ఉన్న పరిస్థితులు, కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టకముందు ఉన్న దుస్థితి మళ్లీ రాష్ట్రానికి తిరిగి వస్తోందని కేటీఆర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా నేడు పండుగ వాతావరణంలో ఉన్నప్పటికీ, రాష్ట్రవ్యాప్తంగా రైతులు యూరియా కోసం అవస్థలు పడుతున్నారని, చలి కాలంలో కూడా గంటల తరబడి, దినాల తరబడి లైన్లలో నిలబడాల్సిన దయనీయ పరిస్థితి కాంగ్రెస్ పాలనలో మళ్లీ వచ్చిందని విమర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమాన్ని గుర్తు చేస్తూ, కేంద్రంతోనూ సమైక్యవాదులతోనూ 14 ఏళ్లు కేసీఆర్ నాయకత్వంలో సాగిన పోరాటాన్ని కేటీఆర్ స్మరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 10 ఏళ్ల పాటు కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం చరిత్రలో చెరగని ముద్రగా నిలిచిందని, ఆ ప్రగతి సంతకాన్ని ఎవరూ తుడిచిపెట్టలేరని స్పష్టం చేశారు. గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వ దుష్పరిపాలనకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పోరాట స్ఫూర్తితో ముందుకు సాగుతున్నారని కేటీఆర్ కొనియాడారు. జెండాను చేతబట్టి నడిపించే నాయకుల కంటే, ఆ జెండాను భూమిలో నిటారుగా పాతి 'ఇది నా జెండా'అని గర్వంగా చెప్పే కార్యకర్తలే పార్టీకి అసలైన బలమని కేటీఆర్ పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల నుంచి రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ప్రతి పోరాటం వరకు లగచర్లలో గిరిజనులపై జరిగిన దాడులకు వ్యతిరేకంగా, రుణమాఫీ పేరుతో రైతులను మోసం చేసిన తీరుకు వ్యతిరేకంగా, రైతుబంధును రెండు సార్లు ఎగ్గొట్టిన అన్యాయంపై, 'ఆరు గ్యారంటీలు ? 420 హామీలు'పై ప్రజా తిరుగుబాటుకు నాయకత్వం వహించిన కార్యకర్తలను కేటీఆర్ అభినందించారు. మూసీ నది పరివాహక ప్రాంతాల్లో జరుగుతున్న దాష్టీకానికి వ్యతిరేకంగా గళమెత్తిన సోదరులను, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో భూముల ఆక్రమణకు నిరసనగా నిలిచిన విద్యార్థులను, రాష్ట్రవ్యాప్తంగా ప్రతి అన్యాయానికి ఎదురు నిలుస్తున్న తెలంగాణ తమ్ముళ్లను, ఆడబిడ్డలను ఆయన ప్రత్యేకంగా స్మరించారు. 2026వ సంవత్సరంలోకి

అడుగు పెడుతున్న ఈ శుభసందర్భంలో ఒకటే విషయం గుర్తుంచుకోవాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. గెలుపులు, ఓటములు శాశ్వతం కావని, అవి తాత్కాలికమని, అప్పుడప్పుడు ఎదురుదెబ్బలు తగులుతాయని, కానీ తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ స్థానం, గులాబీ జెండా స్థానం మాత్రం శాశ్వతమని స్పష్టం చేశారు. ఇతర పార్టీలకు తెలంగాణ రాజకీయాలు ఒక ఆటలా ఉంటే, తెలంగాణ సాధించిన బీఆర్ఎస్‌కు రాజకీయాలు ప్రజల సంక్షేమానికి సంబంధించిన ధర్మమని, ఒక విధి అని కేటీఆర్ తెలిపారు. గెలుపు-ఓటములతో సంబంధం లేకుండా పార్టీ ప్రయాణం నిరంతరం కొనసాగాలని అన్నారు.

ఈ ఏడాది ఒక వైపు పోరాటాన్ని కొనసాగిస్తూనే, మరో వైపు పటిష్టమైన సంస్థాగత నిర్మాణం కూడా అవసరమని కేటీఆర్ స్పష్టం చేశారు. పోరాటం, నిర్మాణం రెండింటినీ ఆధారంగా చేసుకుని ముందుకు సాగాలని, ధర్మం, న్యాయం, నిజాయితీ తమవైపే ఉన్నాయని, అందుకే విజయం ఖాయమని విశ్వాసం వ్యక్తం చేశారు. కేంద్రం, రాష్ట్రం కలిసి రెండు పార్టీలు ఒకటై బీఆర్ఎస్‌పై దాడి చేస్తున్న పరిస్థితి కనిపిస్తున్నప్పటికీ, ప్రజల ఆశీర్వాదం, దైవ ఆశీర్వాదం ఉన్నంతకాలం ఎవరూ ఏమీ చేయలేరని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు జరిగినా బీఆర్ఎస్‌ను అణచివేయడం ఎవరికీ సాధ్యం కాదన్నారు. చివరగా 2028లో తిరిగి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిగా చూడటమే బీఆర్ఎస్ లక్ష్యమని, అదే తమ ధ్యేయమని స్పష్టం చేస్తూ, చిన్నచిన్న ఎదురుదెబ్బలను పెద్దగా పట్టించుకోకుండా జాగ్రత్తగా ముందుకు సాగాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# రాజకీయ ప్రయోజనాల కోసమే కేసీఆర్ జలవివాదం

(మొదటి పేజీ తరువాయి)

ఆయన తీవ్రంగా ఆరోపించారు. గురువారం ప్రజాభవన్‌లో ప్రభుత్వం నిర్వహించిన 'నీళ్లు-నిజాలు' కార్యక్రమంలో భాగంగా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.కేసీఆర్ ఒక్క సంతకం.. తెలంగాణకు శాపంఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమానికి ప్రధాన పునాది అయిన 'నీళ్లు, నిధులు, నియామకాలు' అనే నినాదాన్ని కేసీఆర్ తన పదేళ్ల పాలనలో పూర్తిగా విస్మరించారని విమర్శించారు. ముఖ్యంగా కృష్ణా జలాల పంపిణీ విషయంలో కేసీఆర్ తీసుకున్న నిర్ణయం తెలంగాణకు 'మరణశాసనం' రాసిందని ఆవేదన వ్యక్తం చేశారు. "ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించిన 811 టీఎంసీల కృష్ణా జలాల్లో, కేవలం 299 టీఎంసీలు మాత్రమే తెలంగాణకు చాలంటూ కేసీఆర్ సంతకం చేశారు. దీనివల్ల ఏపీకి 512 టీఎంసీలు దక్కాయి. ఇది తెలంగాణ రైతుల ప్రయోజనాలను దెబ్బతీయడమే. వాస్తవానికి నదీ పరివాహక ప్రాంతం ప్రకారం తెలంగాణకు 71 శాతం వాటా దక్కాలి. కానీ కేసీఆర్ కేవలం 34 శాతానికి అంగీకరించి రాష్ట్రానికి తీరని అన్యాయం చేశారు" అని రేవంత్ రెడ్డి గణాంకాలతో వివరించారు. "ఆనాడు ముఖ్యమంత్రిగా కేసీఆర్, నీటిపారుదల శాఖ మంత్రిగా హరీశ్ రావు పెట్టిన సంతకాలే తెలంగాణ పాలిట మరణ శాసనంగా మారాయి" అని రేవంత్ రెడ్డి ఘాటుగా వ్యాఖ్యానించారు. జూరాల ప్రాజెక్టు విషయంలో వీళ్లిద్దరినీ ఉరి తీసినా తప్పులేదు... ఇలాంటి వాళ్లను మిడిల్ ఈస్ట్ దేశాల్లో అయితే రాళ్లతో కొట్టి చంపుతారని వ్యాఖ్యానించారు. రాజకీయ మనుగడ కోసమే కొత్త డ్రామావరుసగా అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘోర పరాజయం పాలవడంతో ఆ పార్టీ మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. పార్టీపై పట్టు నిలుపుకోవడం కోసం, ప్రజల దృష్టిని మళ్లించడం కోసమే కేసీఆర్ ఇప్పుడు ఫామ్‌హౌస్ నుంచి బయటకు వచ్చి నీళ్ల పంచాయితీ మొదలుపెట్టారని ఆరోపించారు. ఇందుకోసం ఓ అబద్ధాల ప్రచార బృందాన్ని ఏర్పాటు చేసి కాంగ్రెస్ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.గత ప్రభుత్వ వైఫల్యాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 'కృష్ణా, గోదావరి జలాల కేటాయింపులు-వినియోగం' అనే అంశంపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గత ప్రభుత్వ వైఫల్యాలను వివరించారు. ముఖ్యంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై ఆయన కీలక వివరాలు వెల్లడించారు. "గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు కోసం సుమారు రూ. 27,000 కోట్లు ఖర్చు చేసింది. కానీ ఒక్క ఎకరాకు కూడా సాగునీరు అందించలేకపోయింది. కనీస చట్టబద్ధమైన అనుమతులు కూడా లేకుండా పనులు ప్రారంభించి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు" అని ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. గత పదేళ్లలో నీటిపారుదల రంగంపై బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 1.83 లక్షల కోట్లు ఖర్చు చేసినా, ఆశించిన స్థాయిలో కొత్త ఆయకట్టును సృష్టించలేకపోయిందని, పైగా ప్రాజెక్టుల కోసం రూ. 96,000 కోట్ల అప్పులు చేసి రాష్ట్రంపై తీవ్ర ఆర్థిక భారం మోపిందని ఆయన ఆరోపించారు.జనవరి 2న అసెంబ్లీ సమావేశాలు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో, నీటిపారుదల రంగంపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రేవంత్ రెడ్డి ప్రకటించారు. "కృష్ణా, గోదావరి జలాలపై అసెంబ్లీలో చర్చిద్దాం. దమ్ముంటే కేసీఆర్ చర్చకు రావాలి" అని సవాల్ విసిరారు. తెలంగాణ హక్కుల కోసం ట్రిబ్యునళ్ల వద్ద, చట్టపరంగా తమ ప్రభుత్వం పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు.

# ఓటర్ల జాబితా తనిఖీకి ఏఐ వాడాలి

(మొదటి పేజీ తరువాయి)

ఢిల్లీలోని నిర్వాచన్ సదన్‌లో ఈసీ ఉన్నతాధికారులతో సమావేశమైంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, కమిషనర్లు డాక్టర్ సుఖ్‌బీర్ సింగ్ సంధు, డాక్టర్ వివేక్ జోషి ఈ సమావేశంలో పాల్గొన్నారు. జనసేన తరఫున పార్టీ ప్రతినిధులు ఇ. ప్రతాప్ కుమార్, ఆర్.ఎం.వి. సుమంత్ హేజరై, ఎన్నికల సంస్కరణలపై తమ పార్టీ తరఫున పలు సూచనలు అందజేశారు. అయితే, ఈసీకి సమర్పించిన ప్రతిపాదనల వివరాలను జనసేన పార్టీ అధికారికంగా వెల్లడించలేదు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని జనసేన, రాష్ట్రంలో టీడీపీ నేతృత్వంలోని అధికార కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న విషయం తెలిసిందే.ప్రస్తుతం ఉన్న చట్టపరమైన నిబంధనల పరిధిలోనే ఎన్నికల ప్రక్రియను మరింత బలోపేతం చేసేందుకు, దేశంలోని గుర్తింపు పొందిన జాతీయ, రాష్ట్ర స్థాయి పార్టీల నుంచి ఈసీ సూచనలు స్వీకరిస్తోంది. 2025 మార్చిలోనే ఈ ప్రక్రియను ప్రారంభించిన ఎన్నికల సంఘం, అన్ని పార్టీల అధ్యక్షులు, సీనియర్ నేతలతో సమావేశమై వారి అభిప్రాయాలు తెలుసుకోవాలని నిర్ణయించింది. క్షేత్రస్థాయిలో ఎన్నికల అధికారులతో పార్టీలు మరింత చురుకుగా పనిచేయాలని కూడా ఈసీ కోరుతోంది.ఇదే క్రమంలో, గత ఏడాది జులైలో తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ప్రతినిధుల బృందం కూడా ఈసీని కలిసి తమ సూచనలను సమర్పించింది. ఓటర్ల జాబితాలో పారదర్శకత, కచ్చితత్వాన్ని పెంచేందుకు కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) పర్యవేక్షణలో ఏటా థర్డ్-పార్టీ ఆడిట్ నిర్వహించాలని టీడీపీ ఆనాడు ప్రతిపాదించింది. జాబితాలోని అవకతవకలను గుర్తించేందుకు ఇది దోహదపడుతుందని వివరించింది. ఆంధ్రప్రదేశ్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను ముందుగానే ప్రారంభించాలని కోరింది.అంతేకాకుండా, ఓటరు పేరును జాబితా నుంచి తొలగించాల్సి వస్తే, సరైన కారణాలతో కూడిన ఉత్తర్వులు జారీ చేయాలని, సంబంధిత ఓటరుకు ముందస్తు నోటీసు ఇచ్చి వివరణ తీసుకునే అవకాశం కల్పించాలని టీడీపీ స్పష్టం చేసింది. ఓటర్ల జాబితా నిర్వహణలో నకిలీలు, వలస వెళ్లిన వారు, మరణించిన వారి వివరాలను రియల్ టైంలో గుర్తించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత టూల్స్‌ను వినియోగించాలని కూడా సూచించింది. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న టీడీపీ తరఫున, పార్లమెంటరీ పార్టీ నేత లావు కృష్ణ దేవరాయలు ఈ సూచనల లేఖను సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌కు అందజేశారు. తాజాగా టీడీపీ మిత్రపక్షమైన జనసేన కూడా తమ వంతు ప్రతిపాదనలు అందించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# లారీ ఢీకొని 52 గొర్రెల మృతి

## 28 గొర్రెలకు గాయాలు







**చిప్పగిరి, జనవరి, 1, (రిపబ్లిక్ న్యూస్)** అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చిన లారీ గొర్రెల మందపైకి దూసుకెళ్లిన ఘటనలో 52 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందగా, మరో 28 గొర్రెలు గాయాలపాలయ్యాయి. ఈ ఘటన గురువారం తెల్లవారుజామున చిప్పగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని కుందనుగుర్తి గ్రామ బస్ స్టాప్ సమీపంలో జరిగింది.అనంతపురం జిల్లా పామిడి మండలం అనుంపల్లి గ్రామానికి చెందిన ముసలప్పగారి రామచంద్ర (30) జీవనాధారంగా గొర్రెల పెంపకం చేసుకుంటూ సుమారు 300 గొర్రెలను పెంచుతున్నారు. గురువారం తెల్లవారుజామున సుమారు 4:30 గంటల సమయంలో తన గొర్రెల మందను చిప్పగిరి నుంచి నేమకల్ గ్రామానికి తోలుకుంటూ వెళ్తుండగా, తమిళనాడు రాష్ట్రానికి చెందిన **TN 93 B 4779** నంబరు గల లారీ చిప్పగిరి నుంచి ఆలూరు వైపు అతివేగంగా వచ్చి హారన్ కొట్టకుండ గొర్రెల మందపైకి దూసుకెళ్లింది.ఈ ప్రమాదంలో 52 గొర్రెలు మృతి చెందడంతో రైతుకు భారీ ఆర్థిక నష్టం వాటిల్లిందని, గొర్రెల పెంపకమే జీవనాధారం కావడంతో తీవ్రంగా నష్టపోయినట్టు బాధితుడు వాపోయాడు. రెవెన్యూ అధికారులు సంఘటన స్థలాన్ని కి చేరుకొని ఆర్ఐ సునీత, చంద్ర నాయక్ పరిశీలించారు, ఘటనపై చిప్పగిరి పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# కార్మికుల అభ్యున్నతికే నగరపాలక సంస్థ అత్యున్నత ప్రాధాన్యం

## నూతన సంవత్సరం సందర్భంగా కార్మికులతో కలిసి వేడుకలు కమిషనర్ పి. విశ్వనాథ్

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 1)** నగరపాలక సంస్థలో పనిచేస్తున్న కార్మికుల అభ్యున్నతికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు నగరపాలక సంస్థ కమిషనర్ పి. విశ్వనాథ్ స్పష్టం చేశారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని గురువారం తన నివాస కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కార్మికులకు మిఠాయి బాక్సులు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు కమిషనర్ తన సతీమణి పి. చంద్రకళతో కలిసి కార్మికులకు అల్పాహారం వడ్డించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజారోగ్యం, ప్రాథమిక మానవ అవసరాలను సమర్థవంతంగా అందించడంలో కార్మికుల సేవలు అమూల్యమైనవని పేర్కొన్నారు. అందుకే వారి సంక్షేమానికి నగరపాలక సంస్థ ఎప్పుడూ వెనకాడలేదన్నారు. కార్మికులకు వేతనాలు, కిట్లు వంటి సదుపాయాలు సకాలంలో అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని తెలిపారు. నూతన





సంవత్సర వేడుకలను కార్మికులతో కలిసి జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.భవిష్యత్తులో కూడా కార్మికుల అభ్యున్నతికి చట్టపరిధిలో సాధ్యమైన అన్ని సౌకర్యాలను ఎలాంటి జాప్యం లేకుండా కల్పించేందుకు కృషి చేస్తామని కమిషనర్ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రవికుమార్, అదనపు కమిషనర్ ఆర్.జి.వి.కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, మేనేజర్ యన్. చిన్నరాముడు, కార్యదర్శి నాగరాజు, డీసీపీ వెంకటరమణ, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగశివ ప్రసాద్, ఇంచార్జి ఎస్.ఈ. శేషసాయి, అకౌంట్స్ ఆఫీసర్ మురళి, ఎగ్జామినర్ సుబ్రహ్మణ్యం, ఆర్ఓలు జునైద్, ఇశ్రాయేలు, డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ, సూపరింటెండెంట్లు సుబ్బన్న, రామకృష్ణ, మంజూర్ బాషతో పాటు వివిధ శాఖల అధికారులు, కార్పొరేటర్లు పాల్గొని కమిషనర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# డీఐజీగా పదోన్నతి పొందిన విక్రాంత్ పాటిల్ ఐపీఎస్‌కు అభినందనలు

## జిల్లా జడ్జి, కర్నూలు రేంజ్ డీఐజీని మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 1)** కర్నూలు జిల్లా ఎస్పీగా విధులు నిర్వహించిన విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఈ రోజు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీఐజీ)గా పదోన్నతి స్వీకరించారు.ఈ సందర్భంగా గురువారం డీఐజీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ జిల్లా జడ్జి కబర్ధి ని, కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలుసుకుని పూల మొక్కలను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.డీఐజీగా పదోన్నతి పొందిన సందర్భంగా జిల్లా జడ్జి, కర్నూలు రేంజ్ డీఐజీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ కి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.అనంతరం జిల్లా పోలీసు కార్యాలయంలో అడిషనల్ ఎస్పీలు, డీఎస్పీలు, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, డీపీఓ మినిస్టీరియల్ సిబ్బంది, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది కలిసి డీఐజీ విక్రాంత్ పాటిల్





కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఇదే సందర్భంలో ముందుగా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో డీఐజీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్, కర్నూలు ఏపీఎస్పీ 2వ బెటాలియన్ కమాండెంట్ శ్రీమతి దీపికా పాటిల్ ఐపీఎస్ కుటుంబ సమేతంగా కేక్ కట్ చేసి స్పెషల్ బ్రాంచ్ సిబ్బందికి, క్యాంపు కార్యాలయ సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ఎంపీపీ దంపతులను శుభాకాంక్షలు తెలిపిన ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది



**చిప్పగిరి, జనవరి, 1,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి మండలం ఎంపీపీ దంపతులు దేగులపాడు జూటూరు హేమలత, మారయ్య దంపతులను గురువారం ఉదయం స్వగృహంలో శాలువా పూలదండలతో, ఇన్చార్జి ఎంపీడీవో శ్రీనివాసులు, డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు, తదితర సిబ్బంది కలిసి సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సిబ్బందికి ఎంపిపి దేగులపాడు జూటూరు హేమలత, మారయ్య కూడా నూతన సంవత్సర శుభాకాంక్షలు కార్యాలయ సిబ్బందికి తెలియజేశారు. ఆయురారోగ్యాలతో విధి నిర్వహణలో దేవుడు మంచి ఆరోగ్యాన్ని, జ్ఞానాన్ని ప్రసాదించాలని 2026 సంవత్సరంలో ప్రతి ఒక్కరికి భగవంతుడు మేలు చేయాలని ఎంపీపీ దంపతులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రాంబ్రహ్మం, పంచాయతీ కార్యదర్శులు బాలన్న, జై రామ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

# నూతన సంవత్సర శుభాకాంక్షలు







**చిప్పగిరి, జనవరి, 1,( రిపబ్లిక్ న్యూస్)** నూతన సంవత్సరం సందర్భంగా గురువారం ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి, వైకుంఠం శివప్రసాద్ దంపతులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపామని, బిల్డోన సొసైటీ చైర్మన్ కొండ రామాంజనేయులు మండల కన్వీనర్ పురుషోత్తం, సర్పంచ్ దాసరి గోవిందరాజులు తెలిపారు, విలేకరుల సమావేశంలో కొండ రామాంజనేయులు మాట్లాడుతూ ఈ 2026వ సంవత్సరం మీ జీవితంలో కొత్త ఆశలు ఎన్నో విజయాలు సంపూర్ణ ఆరోగ్యం మరియు ఆనందాన్ని తీసుకుని రావాలని కోరారు, మండల కన్వీనర్ పురుషోత్తం మాట్లాడుతూ మన జీవితాల్లో చిన్న చిన్న ఆనందాలు నిజమైన చిరునవ్వులు నింపాలని, మన చుట్టూ ఉన్న వాళ్ళ సంతోషమే మన బలంగా మారాలని, మీకు మరియు మీ కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో అశోక్ యాదవ్ టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు







**చిప్పగిరి ,జనవరి, 1,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి మండల జనసేన అధ్యక్షుడు కే చిరంజీవి గురువారం పత్తికొండ డి.ఎస్.పి వెంకటరామయ్య, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు నారాయణ, తెలుగుదేశం పార్టీ చిప్పగిరి ఎంపీటీసీ ఎల్లంకి రజిని, నీ మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో చిరు ఫోటో స్టూడియో వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతంగా హిందూ సమ్మేళనం

## నిత్య సురభి చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ నిర్మలమురళి

**అనంతపురం ఆధ్యాత్మికం, జనవరి 01,(రిపబ్లిక్ న్యూస్):** స్వామి వివేకానంద హిందువుగా జీవించు హిందువుగా గర్వించు అని ప్రపంచానికి చాటిచెప్పారని పేర్కొన్నారు.ఈ లక్ష్యంతోనే రాష్ట్రీయ స్వయంసేవకంగా 100 సంవత్సరాలలో అడుగుపెడుతున్న శుభ సందర్భంగా అనంతపురంలో హిందూ సమ్మేళనం వైభవంగా మారమ్మ దేవాలయం నాయక్ నగర్ లో నిర్వహించారు. ముఖ్య అతిథులుగాఆలూరు లక్ష్మీకాంత్ శర్మ ఆధ్యాత్మికవేత్త, పురోహితులు, డాక్టర్. ఎస్. నిర్మలమురళి ఫౌండర్ నిత్యసురభి చారిటబుల్ ట్రస్ట్, పూజారి చంద్రీ బాయ్, ముఖ్య వత్తగా ఆలూరు రాఘవేంద్ర అడ్వకేట్ ,ఆర్ఎస్ఎస్ ప్రాంతా సంపర్క ప్రముఖ ఆంధ్ర ప్రదేశ్ పాల్గొన్నారు. ఈ






సందర్భంగా నిత్య సురభిచారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ నిర్మల మురళి మాట్లాడుతూ లక్ష్మీకాంత్ శర్మ ప్రతిరోజు ఆచారాలను పాటించి వారి జీవితాన్ని అర్థవంతంగా జీవించాలని , వాటి అర్థాన్ని తెలిపారు. నిర్మలమురళి దేశ ప్రగతికి స్త్రీ శక్తి ఎంతో ముఖ్యమని కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయడానికి స్త్రీ యొక్క పాత్ర ఎంతో విశిష్టమైనదని నవ సమాజాన్ని నిర్మించడానికి స్త్రీయే ప్రధాన కారణం అని తెలిపారు. రాఘవేంద్ర పంచ పరివర్తనకు సంబంధించి దేశీయ వస్తువులను వాడాలని, హిందువుల ఐక్యతను చాటాలని, ప్లాస్టిక్ వాడకం తగ్గించి పర్యావరణాన్ని రక్షించాలని, సోదరభావంతో మెలగాలని వారు సూచించారు. కార్యనిర్వాహకులు భాస్కర్ నాయక్, ఆంజనేయులు , హేమంత్ , లిఖిత్ తదితరులు పాల్గొన్నారు.

# పాములపాడు ఎస్సై పి.తిరుపాలు కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రజాసంఘాల నాయకులు

**పాములపాడు జనవరి-1 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు ఎస్సై-పి.తిరుపాలు కు మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, మండల కో ఆప్టేడ్ మెంబర్ సయ్యద్.ముర్తుజాఅలీ, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.షేక్షాఅలీ, సోషల్ మీడియా ప్రతినిధులు డక్కా.శ్రీకాంత్, షేక్. మహబూబ్ బాష, గోవిందు లు స్వీట్లు, పండ్లు ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భముగా ప్రజాసంఘాల నాయకులు మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కె.అంకన్న, మండల కో ఆప్టేడ్ మెంబర్ సయ్యద్.ముర్తుజాఅలీ, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.షేక్షాఅలీ, సోషల్ మీడియా ప్రతినిధులు డక్కా.శ్రీకాంత్,



గోవిందు, షేక్.మహబూబ్ బాష లు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం-2026 లో, మరియు భవిష్యత్తులో ఎస్సై-పి.తిరుపాలు పర్యవేక్షణలో మండల ప్రజలందరూ ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా, వర్గ బేధాలకు పోకుండా, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, మంచి పౌరులుగా రాజకీయాలకు అతీతంగా, కుల మతాల అతీతంగా స్నేహపూర్వకంగా మానవత్వంతో, సుఖ సంతోషాలతో అందరూ కలిసిమెలిసి జీవించాలని అందులో మేమందరం కూడా ఉండాలని ఆ దేవుని ప్రార్థిస్తూ, ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మండల ప్రజలందరికీ మరియు రాష్ట్ర ప్రజలందరికీ పేరుపేరునా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888



# జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దాం

## 2026లో కొత్త ఉత్సాహంతో పనిచేయాలి :జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి








**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జనవరి 1)**
2026 నూతన సంవత్సరంలో కర్నూలు జిల్లా అభివృద్ధికి అధికారులందరూ సమిష్టిగా కష్టపడి పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా జిల్లాను ప్రగతి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పని చేయాలని ఆమె సూచించారు.ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరిని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, డిఆర్ఓ సి. వెంకట నారాయణమ్మతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, 2026 సంవత్సరంలో జిల్లా అభివృద్ధి లక్ష్యంగా కొత్త ఉత్సాహంతో, సమన్వయంతో పనిచేయాలని అధికారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రధాన లక్ష్యంగా ప్రతి విభాగం ముందుకు సాగాలని తెలిపారు.అదేవిధంగా జాయింట్ కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్‌ను జిల్లా అధికారులు, రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# రూ.కోటితో సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే దగ్గుపాటి భూమి పూజ

### 2026లో మరింత అభివృద్ధి చూస్తారన్న ఎమ్మెల్యే దగ్గుపాటి -దగ్గుపాటి రాకతో శ్రీనగర్ కాలనీకి మహర్దశ



**అనంతపురం సంక్షేమం, జనవరి 01, (రిపబ్లిక్ న్యూస్):**
అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అభివృద్ధి పనులతో నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు. శ్రీనగర్ కాలనీలో ఎప్పటి నుంచో పెండింగ్ లో ఉన్న సిసి రోడ్డుకు భూమి పూజ చేశారు. కోటి రూపాయలతో ఈ రోడ్డు నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వైకుంఠం జయచంద్రా చౌదరితో పాటు శ్రీనగర్ కాలనీ వాసులు, టిడిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భూమి పూజ చేసిన అనంతరం శ్రీనగర్ కాలనీవాసులు ఎమ్మెల్యే దగ్గుపాటికి శుభాకాంక్షలుతో పాటు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనంతపురం అర్బన్ నియోజకవర్గ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గత ఐదేళ్ల జగన్ రెడ్డి పాలనలో ఎక్కడా అభివృద్ధి జరగలేదని వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చిన ఏడాదిన్నరలోని వ్యవస్థల్ని గాడిలో పెట్టి.. అభివృద్ధిని పట్టాలెక్కించారన్నారు. గతంలో రోడ్డు మీదకు రావాలంటేనే భయపడే పరిస్థితి ఉండేదన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో అనేక చోట్ల నూతన రోడ్లు, మరమ్మత్తులు చేశామన్నారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో కూడా గత ఐదేళ్లలో ఒక్క రోడ్డు కూడా వేయలేదని విమర్శలు చేశారు. గత 18 నెలలు కాలంలో అనేక చోట్ల రోడ్లు డ్రైనేజీల నిర్మాణం చేపట్టామన్నారు. నగరానికి జూబ్లీహిల్స్ లాంటి ప్రాంతంగా ఉన్న శ్రీనగర్ కాలనీలో నాలుగు కోట్లతో 80 ఫీట్ రోడ్డు నిర్మించామన్నారు. అలాగే సీసీ రోడ్డుకు కూడా కోటి రూపాయలతో భూమి పూజ చేశామన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న పనులను కూడా పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. 2026లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తామని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు.

### ఎమ్మెల్యే దగ్గుపాటితో ఈ కాలనీలో అభివృద్ధి పనులు వేగం

అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ రాకతో శ్రీనగర్ కాలనీకి మహర్దశ వచ్చిందని.. శ్రీనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు జయచంద్ర చౌదరి అన్నారు. కాలనీలో సిసి రోడ్డుకి భూమి పూజ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2005లో ఈ కాలనీలో నాతోపాటు మరో ఇద్దరు మాత్రమే ఇక్కడ ఉండేవారన్నారు. ఈ ప్రాంతంలో ఉచితంగా ఇల్లు ఇస్తామన్నా కూడా వచ్చే వారు కాదని.. దొంగతనాలు వంటివి జరిగేవన్నారు. క్రమంగా తమ సొంత డబ్బుతోనే చిన్న చిన్న కార్యక్రమాలు చేపట్టామని.. ఇప్పుడు ఇది నగరంలోని ఒక కాస్ట్లీ ప్రాంతంగా మారిపోయిందన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి వచ్చిన తర్వాత ఈ కాలనీలో క్రమంగా అభివృద్ధి పనులు వేగం పుంజుకున్నాయన్నారు. ఈ ఏడాదిన్నర కాలంలోనే ఇక్కడ అనేక కార్యక్రమాలు జరిగాయన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న సిసి రోడ్డు కూడా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. శ్రీనగర్ కాలనీవాసులు ఎమ్మెల్యే దగ్గుపాటికి భవిష్యత్తులో అన్ని విధాలుగా అండగా ఉంటారని వైకుంఠం జయచంద్ర చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలస్వామి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, టిడిపి నాయకులు సుధాకర్ యాదవ్, రాజారావు, చేపల హరి, మోహన్ కుమార్, గోపాల్ గౌడ్, భక్తవస్తలం నాయుడు, బోయపాటి బాలప్ప, సింగవరం రవి, గోళ్ళ సుధాకర్ నాయుడు, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతా మాస ఉత్సవాలను జయప్రదం చేయాలి

### జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్



**అనంతపురం ప్రతినిధి, జనవరి01,(రిపబ్లిక్ న్యూస్):**
నేటి నుండి జిల్లావ్యాప్తంగా జరుగుతున్న జాతీయ రహదారి భద్రతా మాస ఉత్సవాలను జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ పిలుపునిచ్చారు. గురువారం ఉదయం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో రవాణా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన మాసోత్సవాల ప్రచార సామాగ్రిని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రవాణా శాఖ ఆధ్వర్యంలో 2026, జనవరి 1 నుండి 31 వరకు జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలను చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్ తెలిపారు. ముఖ్యంగా శిక్షణతో పాటు భద్రత సాంకేతికత ద్వారా వాహనదారులలోపరివర్తన అవగాహన పెంపొందించడానికి ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. మన ఆలోచన విధానాన్ని బట్టి మన జీవితం ఉంటుందని మన ఆలోచన విధానాన్ని బట్టి మనం ప్రవర్తించుకోవాలని చెడు ప్రవర్తనలే మన ప్రమాదాలకు ముఖ్య కారణమని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇంజనీరింగ్ శాఖలు కూడా బ్లాక్ స్పాట్లను పరిశీలించి లోపాలను గుర్తించి రోడ్డు ప్రమాదాలు లేకుండా సవరించే విధంగా చర్యలు తీసుకోవాలని రోడ్ భద్రత నియమాలపై రవాణా శాఖ మరియు విద్యాశాఖలు సమన్వయం చేసుకొని క్షేత్రస్థాయిలో విసుతమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వాహనదారులు ఎట్టి పరిస్థితుల్లో మద్యాన్ని సేవించి వాహనాన్ని నడపరాదని, సెల్ఫోన్ లో మాట్లాడుతూ వాహనాన్ని నడపకూడదని హైవే మీద ఆటో తదితర వాహనాల్లో ప్రయాణికులు అధిక సంఖ్యలో ప్రయాణించడం, రాత్రి వేళల్లో సైకిల్ ట్రాక్టర్ల ల్లో రోడ్లమీద ప్రయాణం ప్రమాదకరమని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. మీకోసం మీ కుటుంబ సంక్షేమం కోసం మరియు మెరుగైన మన సమాజం కోసం ప్రభుత్వం సూచించిన విధంగా కచ్చితంగా రహదారి సూచనలను ప్రతి ఒక్కరూ పాటించాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా టూ వీలర్ నడిపేవారు హెల్మెట్ ధరించడం క్షేమమని అలాగే చిన్న పిల్లలు లైసెన్స్ లేని వారు వాహనం నడపడం నేరమని తెలిపారు. రహదారి భద్రత మనందరి బాధ్యతగా గుర్తించుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. రోడ్డు భద్రత పై వీలైనంతగా ప్రజల్లో చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని సంబంధిత శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ సూచించారు. అలాగే పోలీస్ మరియు రవాణా శాఖలో హెల్మెట్ ధరించని వారిపై అతివేగంతో ప్రయాణించే వాహనదారులపై డ్రంక్ అండ్ డ్రైవ్ చేసే వారిపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జనవరి 2026నుంచి పెట్టాలిటీ నెలగా ఉండేటట్లు చూడాలని అన్ని శాఖలను రోడ్డు వినియోగదారులను వాహనదారులను జిల్లా కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్ హార్, ఉప రవాణా కమిషనర్ వీర్రాజు ఆర్టిఓ సురేష్ నాయుడు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసులు సునీత మనోహర్ లహరి తదితరులు పాల్గొన్నారు.

# కర్నూలు ఎంపీ కి ఎమ్మార్పీఎస్ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు



**కర్నూలు ప్రతినిధి, జనవరి 1,( రిపబ్లిక్ న్యూస్)** కర్నూలు ఎంపీ బస్తి పాటి నాగరాజుకి ఎమ్మార్పీఎస్ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు, ఎమ్మార్పీఎస్ నాయకులతో మాట్లాడుతూ ఎంపీ నాగరాజు మాదిగలకు ఎప్పుడు నిరంతరంగా కృషి చేస్తానని తెలిపారు, ఎంపీకి శుభాకాంక్షలు తెలిపిన వారిలో నాయకల్లో సోమ సుందరం ఎమ్మార్పీఎస్ ఫౌండర్ ప్రెసిడెంట్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అవార్డు గ్రహీతకు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఉపసాని సుధాకర్ సిద్ధప్ప సురేష్ మధు ఎర్రన్న ఉప్పసాని బాబు దావీదు మద్దిలేటి మొదలగువారు శుభాకాంక్షలు తెలుపుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెడలు వేసి సాల్వ్ కప్పి సన్మానించారు, ఈ కార్యక్రమం ఉద్దేశించి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నిరంతరం పోరాడినందున నేషనల్ అవార్డు రావడం సోమ సుందరం మాదిగ పోవాల్సి ఎంతో సాహిత్యంగా ఉన్నదని అందరూ కలిసిమెలిసి జీవించాలని ఎంపీ బస్తిపాటి నాగరాజు,తెలియజేశారు

# అనంత నివాసంలో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు







**అనంతపురము ప్రతినిధి, జనవరి 01,(రిపబ్లిక్ న్యూస్):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి నివాసంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున చేరుకుని అనంతకు శుభాకాంక్షలు తెలియజేశారు. పూల మొక్కలు, పుష్పగుచ్ఛాలు అందించారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ కొత్త ఏడాదిలో ప్రజలంతా సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. కూటమిపాలనలో గత ఏడాది అన్నదాతలు అష్ట కష్టాలు పడ్డారని.. జిల్లాలో శాంతిభద్రతలు అదుపు తప్పాయని తెలిపారు. కొత్త సంవత్సరంలో ఆయన ప్రభుత్వం రైతాంగాన్ని ఆదుకునే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా ఉన్నతాధికారులు శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# అంగరంగ వైభవంగా నూతన సంవత్సర వేడుకలు

### రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు



**అనంతపురం రాప్తాడు, జనవరి 0 1, (రిపబ్లిక్ న్యూస్):**రాప్తాడు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ సమన్వయకర్త తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఇంటివద్ద గురువారం నూతన సంవత్సర ప్రారంభ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం నుంచి నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల నుంచి ఎంపిపిలు, జెడ్పిటిసి సభ్యులు, ఎంపిటిసి సభ్యులు, సర్పంచులు, అనుబంధ విభాగ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి గజమాలలతో సత్కరించి అభిమానాన్ని చాటుకున్నారు, బొకేలు అందజేసి, పూలదండలు వేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ శ్రేణులతో ఆయన నివాసం వద్ద కిక్కిరిసింది. పెద్ద ఎత్తున భోజన వసతి కల్పించారు. వచ్చిన ప్రతి ఒక్కరినీ అప్యాయంగా పలకిరించిన ప్రకాష్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

# బీరువా పగలగొట్టి బంగారం చోరి.



**ఓబులవారిపల్లి జనవరి 1 రిపబ్లిక్ న్యూస్.**
పోలీస్ స్టేషన్ కు కూతవేటి దూరములో బుధవారం రాత్రి బంగారం చోరీ జరిగింది, వివరాల్లోకి వెళితే మండల కేంద్రం ఓబులవారిపల్లి లోని కల్లాల మిట్టన ఊరంతా నిద్రిస్తున్న రాత్రి 12 గంటల సమయంలో ఇంటిలో ఇద్దరు మహిళలు నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని నలుగురు వ్యక్తులు ఇంటిలోనికి ప్రవేశించి గుర్తు పట్టకుండా ఉండేందుకు ముఖానికి గుడ్డలు కట్టుకొని ఇంటిలోని ప్రవేశించి మహిళలు ఇద్దరిని తాళ్లతో బంధించి అరవనీ కుండా మూతికి మాస్కింగ్ టేప్ వేసి బీరువా పగలగొట్టి అందులో ఉన్న ఎనిమిది తులాల బంగారం 35 వేల రూపాయల నగదు మహిళల మేడలోఉన్న సరుడు, చెవి కమ్మలు, దోచుకెళ్లారు, రైల్వే కోడూరు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు ఆదేశాల మేరకుఓబులవారిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ మహేష్ నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు ఈ సందర్భంగా మహేష్ నాయుడు మాట్లాడుతూ చోరీస్ చేసిన దొంగలను వీలైనంత తొందరలో పట్టుకుని చట్టం ముందు నిలబెడతామని అన్నారు.

# గాండ్ల కులస్తులు విద్యాపరంగా ఎదగాలి

## ముఖ్యఅతిథి సిఐడి సిఐ శివ ప్రసాద్ :అన్ని రంగాల్లో గాండ్ల కులస్తులు రాణించాలి- సీఐ వెంకటేశ్వర్లు

## ఘనంగా ఏజీటీయుపిఎస్ఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ





**అనంతపురం ప్రతినిధి, జనవరి 01,(రిపబ్లిక్ న్యూస్):** గాండ్ల కుల సామాజిక వర్గీయుల పిల్లలు విద్యాపరంగా ఎదగాలని, అందుకు తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పాటు ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు తగిన సహాయ సహకారాలు అందించాలని ముఖ్య అతిథి సిఐడి విభాగం (కర్నూల్) సీఐ శివ ప్రసాద్ ఆకాంక్షించారు. అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమ సంఘం (ఏ జి టి యు పి ఎస్ ఎస్) సంక్షేమ సంఘం 2026 నూతన ఆంగ్ల సంవత్సరం క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించి ప్రసంగించారు. గురువారం సాయంత్రం అనంతపురంలోని ఉపాధ్యాయ భవన్లో నిర్వహించిన నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఏ జి టి యు పి ఎస్ ఎస్ జిల్లా అధ్యక్షులు చిగిచెర్ల నాగరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్య అతిథి శివప్రసాద్ మాట్లాడుతూ విద్య ద్వారానే ప్రతి ఒక్కరి జీవితాలు బాగుపడతాయని, విద్యావంతులు ఉన్న కుటుంబాల్లో మెరుగైన జీవన విధానాన్ని అలవర్చుకోవడమే కాకుండా, సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి, కులాభివృద్ధికి ఇతోధికంగా తోడ్పడవచ్చని ఆయన పిలుపునిచ్చారు. ఉన్నత విద్యావంతులుగానూ , రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో గాండ్ల కులస్తులు ఎదుగుతూ భావితరాలకు చేయూతనివ్వాలని, సూచించారు.ముఖ్య అతిథి అనంతపురం వన్ టౌన్ సిఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, గాండ్ల సామాజిక వర్గీయులు ఉన్నత స్థానాల్లో ఉండడం హర్షనీయమని, భవిష్యత్తు తరాల పిల్లలు అన్ని రంగాల్లో మరింత ఎత్తుకు ఎదగాలని ఆకాంక్షించారు. ఏ జి టి యు పి ఎస్ ఎస్ విద్యార్థులకు చేయూతనివ్వడానికి తగిన సహకారం అందిస్తామని చెప్పడం హర్షనీయమన్నారు. సభకు అధ్యక్షత వహించిన చిగిచెర్ల నాగరాజు మాట్లాడుతూ గాండ్ల సామాజిక వర్గీయుల అభ్యున్నతే లక్ష్యంగా ఏ జి టి యు పి ఎస్ ఎస్ పని చేస్తుందన్నారు. ఏడాదిన్నర క్రితం రాష్ట్రస్థాయిలో వాకాటి హరికృష్ణ రాష్ట్ర అధ్యక్షులుగా ఆవిర్భవించిన ఈ సంఘం రాష్ట్రస్థాయిలో దినదిన ప్రవర్తమానం అవుతోందని, గాండ్ల కులస్తులను సమైక్య పరుచుకుంటూ ముందుకు సాగడమే తమ సంఘం లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథిగా విచ్చేసిన అఖిల గాండ్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పెరవలి రాము మాట్లాడుతూ గాండ్ల కులస్తులు సమాజంలో వెనకబడి ఉన్నారని, మన కుల ఔన్నత్యాన్ని చాటడానికి నిరంతరం ఐక్యంగా ఉద్యమించడం అవసరమన్నారు. ఏ జి టి యు పి ఎస్ ఎస్, సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సంయుక్తంగా గాండ్లకుల సంక్షేమానికి అభివృద్ధికి కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఏ జి టి యు పి ఎస్ ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరవలి రమేష్, కోశాధికారి ఎస్ సూర్యనారాయణ, విద్యుత్ శాఖ డి ఈ బచ్చు రమణమూర్తి, గాండ్ల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి వెంకటరాముడు, కోశాధికారి లక్ష్మీనారాయణ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి గంగాధర్, జిల్లా మహిళా విభాగం నాయకురాలు లలితమ్మ, ప్రభుత్వ సరోజన ఆస్పత్రి రిటైర్డ్ ఆర్ఎంవో డాక్టర్ వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు రెడ్డయ్య, రిటైర్డ్ ప్రిన్సిపల్ నాగభూషణ, ఏ జి టి యు పి ఎస్ ఎస్ మహిళ విభాగం రాష్ట్ర కార్యదర్శి కె.విజయలక్ష్మి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జీ.నరసింహుడు, మాజీ ప్రధాన కార్యదర్శి గవ్వల రమేష్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి కేపీ కుమార్, లెక్చరర్ రవికుమార్, ఏ జి టి యు పి ఎస్ ఎస్ కార్యవర్గ సభ్యులు, గాండ్ల సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## వైకుంఠం ప్రభాకర్ చౌదరి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు

### బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరిగిరి నారాయణస్వామి, శిరిశాల రాంబాబు



**అనంతపురం రాంనగర్, జనవరి 01, (రిపబ్లిక్ న్యూస్):** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, అనంతపురం అర్బన్ మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి గారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్ఛం అందించి సిరిగిరి నారాయణస్వామి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నారాయణస్వామి మాట్లాడుతూ... వెనకబడిన బేడ బుడగ జంగం కులం అభివృద్ధికి వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. కొత్త సంవత్సరం కచ్చితంగా వైకుంఠం ప్రభాకర్ చౌదరి గారికి కలిసి రావాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు ఆయన తెలిపారు.. ఈ కార్యక్రమంలో రాసుట్టి కుల్లాయప్ప మోతి సుంకన్న. శిరిశాల రమేష్ మోతి మాధవ, మోతి రాజేష్, సిరిగిరి మారి, మోతి రమణ, ధూపం అంజి, మోతి లోకేష్, మోతి కుళ్లాయప్ప, మధు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బహుజన సేన శాంతిపురం మండల బిసి టౌన్ అధ్యక్షులు శంకరప్పను పరామర్శించిన బహుజనసేన బృందం



**శాంతిపురం జనవరి 1 రిపబ్లిక్ న్యూస్** శాంతిపురం మండలం గడ్డురు గ్రామంలో బహుజన సేన శాంతిపురం టౌన్ బీసీ అధ్యక్షులు శంకరప్ప గత పది రోజులకు ముందర ఆయనకు హార్ట్ సమస్యతో బాధపడుతూ ఒకటిస్టెంతులు వేసుకోవడం జరిగింది చాలా బాధాకరం మా బహుజనసేన బృందం వారి ఇంటి దగ్గరికి వెళ్లి ఆయనకు మనోధైర్యాన్ని ఇస్తూ పలకరిస్తూ పండ్లు పలహారాలు అందించడం జరిగింది . ఆయనకు మరల హాస్పిటల్ అవసరం ఏదైనా ఉంటే. బహుజన సేన వ్యవస్థాపకులు శ్రీ చందు గారు కూడా ఫోన్లో పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి గోవిందప్ప మరియు కుప్పం నియోజకవర్గ అధ్యక్షులు మహేష్కుమార్. అలాగే శాంతిపురం మండల అధ్యక్షులు జయచంద్ర. గారు పళ్ళు పరహారాలు అందించి మన సంస్థ మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చి పరామర్శించడం జరిగింది......

## టీ.సీ. వరుణ్ నివాసంలో మిన్నంటిన నూతన సంవత్సర వేడుకలు

### అహుడ అభివృద్ధికి పునరంకితం అవుదామని పిలుపు



**అనంతపురం ప్రతినిధి, జనవరి 01,(రిపబ్లిక్ న్యూస్):** జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు అహుడ చైర్మన్ టీ.సీ.వరుణ్ గారి స్వగృహంలో నూతన సంవత్సర సంబరాలు అంబరాన్ని అంటాయి. జనసేన నాయకులు, కార్యకర్తలు మరియు కూటమి శ్రేణుల రాకతో ఆయన నివాసం పండుగ వాతావరణాన్ని తలపించింది. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జిల్లా నలుమూలల నుండి వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, జనసేన నాయకులు, అశేష సంఖ్యలో జనసైనికులు, వీరమహిళలు మరియు ప్రజా సంఘాల నేతలు తరలివచ్చి టీ.సీ.వరుణ్ గారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్యకర్తలు ఆయనను గజమాలలు, పుష్పగుచ్చాలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పలువురు నేతలు ఆయనకు మొక్కలను అందజేశారు. టీ.సీ.వరుణ్ గారు తన కుటుంబ సభ్యులతో కలిసి వచ్చిన ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు పంచుకున్నారు. అదేవిధంగా జనసేన నగర అధ్యక్షులు పొదిలి బాబురావు గారిని శాలువాతో సత్కరించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం అహుడ అధికారుల సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా అహుడ చైర్మన్ టీ.సీ.వరుణ్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో వినూత్న సంస్కరణలు ప్రవేశపెట్టి అహుడను రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలబెడతాను. ప్రధానినరేంద్ర మోదీ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరం పునరంకితం కావాలి“ అని పిలుపునిచ్చారు. అందరి సమన్వయం, సహకారంతోనే అభివృద్ధి సాధ్యమని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తన ప్రథమ కర్తవ్యమని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్ష వ్యక్తం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 01 రిపబ్లిక్ న్యూస్** స్కూటర్ను కారు ఢీకొనడంతో వృద్ధుడు అక్కడికక్కడే మరణించిన సంఘటన చౌడేపల్లి మండలంలో గురువారం చోటుచేసుకుంది మండలంలోని పంచాయతీ కేంద్రం ఏ కొత్తకోట కి చెందిన కుమ్మరి వెంకటరమణ తన సొంత పనుల నిమిత్తం దాదేపల్లికి టూ వీలర్ పై బయలుదేరాడు గ్రామంలోనే మలుపు వద్ద ఎదురుగా వస్తున్న కారు కొనడంతో వెంకటరమణ అక్కడికక్కడే మృతి చెందాడు పురుషుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు.



## జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ కు వెల్లువెత్తిన శుభాకాంక్షలు





**అనంతపురం కలెక్టరేట్, జనవరి 01,(రిపబ్లిక్ న్యూస్):** నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ కి మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమం లోశుభాకాంక్షలువెల్లు వెత్తాయి. గురువారం ఉదయం నుంచి మధ్యాహ్నం దాకా జిల్లా కలెక్టరేట్ లోని రెవెన్యూ భవన్ లో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, డిఆర్ఓ మలోలా కలెక్టరేట్ ఉద్యోగ సిబ్బందితో పాటు వివిధ ప్రభుత్వ శాఖల్లోని అధికారులు, ఉద్యోగులు ప్రజాప్రతినిధులు, సామాన్య ప్రజలు, ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక సంఘాల నాయకులు, స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు తదితరులు పెద్ద ఎత్తున జిల్లా కలెక్టర్ ను కలిసి నూతనసంవత్సరశుభాకాంక్షలను తెలియజేశారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ కూడా తనను కలిసిన వారితో ఆప్యాయంగా మాట్లాడుతూ నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతన సంవత్సరం ప్రజలందరి జీవితాలలో వెలుగులు నింపి సుఖ సంతోషాలతో విలసిల్లాలని సకాలంలో వర్షాలు కురవాలని కోరుకుంటూ ప్రతి ఒక్కరికి శుభాలు జరగాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు. జిల్లా అభివృద్ధికి ప్రతి సహకరించాలన్నారు. అలాగే ఆయా శాధికారులు ప్రభుత్వం ద్వారా నిర్దేశించిన లక్ష్యాలను అధికమించి సత్ఫలితాలను సాధిస్తూ జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేయాలని పలు శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. అంతకుముందు కసాపురం దేవస్థానం వేద పండితుల ఆధ్వర్యంలో కలెక్టర్ ఆశీర్వాదం పొందారు. కలెక్టర్ ను కలిసిన వారందరూ విద్యార్థులకు అవసరమయ్యే విధంగా పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు తదితర సామాగ్రిని జిల్లా కలెక్టర్ కు అందజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. 20 26 నకు సంబంధించిజిల్లా రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారుల సంఘం, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం, యుటిఎఫ్, తదితర సంఘాల ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్లను డైరీలను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అలాగే రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న 16 మందిడిప్యూటీ తాసిల్దారుగా పదోన్నతి పొందిన సందర్భంగా వారికి నియామక ఉత్తర్వులను జిల్లా కలెక్టర్ అందజేశారు.

## మాజీ ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి కి నూతన సంవత్సర శుభాకాంక్షలు

### సత్య సాయి జిల్లా వైస్ ప్రెసిడెంట్ జూటూరు చంద్రకుమార్, ఎస్సీ సెల్ కార్యదర్శి బండారు అనిల్ కుమార్



**శ్రీ సత్య సాయి ప్రతినిధి, జనవరి 01, (రిపబ్లిక్ న్యూస్):** నూతన సంవత్సర సందర్భంగా రాప్తాడు నియోజకవర్గ వైసిపి మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కి సత్య సాయి జిల్లా వైస్ ప్రెసిడెంట్ జూటూరు చంద్రకుమార్, ఎస్సీ సెల్ కార్యదర్శి బండారు అనిల్ కుమార్ తదితరులు కలిసి శాలువాతో సత్కరించి ప్రత్యేక హారాన్ని వేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలకు ఆయురారోగ్యాలను ప్రసాదించి కార్య సాధనలో విజయాలు సాధించాలని పేర్కొన్నారు. అందులో భాగంగా గత వైసీపీ ప్రభుత్వంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని సూచించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల్లో సంక్షేమం అభివృద్ధి మరిచి రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేసిందని దుయ్యబట్టారు. రెడ్ బుక్ రాజ్యాంగాన్ని పక్కనపెట్టి అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలులో ఉంచి అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను పేరు మార్చి కూటమి ప్రభుత్వం వారికి అనుకూలంగా పథకాల పేర్లను మార్పు చేసిందని, మార్పు దిశగా చేసిన వాటిని గత వైసీపీ ప్రభుత్వంలో ఎలా సంక్షేమ పథకాలు అమలు చేశారో కూటమి ప్రభుత్వం అలాగే అమలు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మన్నిల హరి రమేష్ బెంగళూరు, సాఫ్ట్వేర్ ఇంజనీర్స్ దీపక్, విజయ్ కుమార్, సందీప్ చెన్నై కొత్తపల్లి మండలం ఓబులంపల్లి పంచాయతీ నాయకులు మొండి ఆంజనేయులు మొండి తిమ్మాజి తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



**అనంతపురం వైద్యం, నవంబర్ 01,(రిపబ్లిక్ న్యూస్):** నూతన సంవత్సర సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు. డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఈ బి దేవి గారిని జిల్లా కార్యాలయంలో పనిచేస్తున్న ప్రోగ్రాం అధికారులు, సిబ్బంది , వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా లెప్రసీ,ఎయిడ్స్, టీ బి అధికారి డా.జయలక్ష్మి, జిల్లా వ్యాధి నిరోధక టీకాలు అధికారి డా. శశిభూషణ్ రెడ్డి. ఎన్ హెచ్ ఎం ప్రోగ్రాం అధికారి డా. శ్రీనివాస్ రెడ్డి, డా. విష్ణుమూర్తి, డా.గంగాధర్ రెడ్డి,జిల్లా మలేరియా అధికారి ఓబులు, కార్యాలయ పరిపాలన అధికారి గిరిజ మనోహర్రావు, డిప్యూటీ హెచ్ఈఓ గంగాధర్, డిప్యూటీ డెమో లక్ష్మీనారాయణ. ఎన్.హెచ్.ఎం విభాగ సిబ్బంది కిషోర్,ఫణి, ఎన్జీవో అసోసియేషన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మాధవ, ఎల్టి అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శ్రీధర్ బాబు, ఎన్జీవో జిల్లా జనరల్ సెక్రెటరీ చంద్రమోహన్, ఇతర వైద్య అధికారులు, సిబ్బంది జిల్లా వైద్య అధికారిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# అసెంబ్లీ ముందుకు నీటి తగాదాలు

హైదరాబాద్, **జనవరి01,(రిపబ్లిక్ న్యూస్)::** గురువారం 2వ తేదీనుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో కేవలం నీటి జలాలలపై మళల్ఈ పంచాయితీకి బిఆర్ఎస్ సిద్ధం అవుతోంది. కృష్ణా,గోదావరి జలాల విషయంలో ఎపి ప్రభుత్వం, కేంద్రం అనుసరిస్తున్న తీరును ప్రధానంగా ప్రస్తావించడం ద్వారా రేవంత్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలని నిర్ణయించుకున్నట్లు స్పష్టం అవుతోంది. రేవంత్ సర్కార్ కూడా నదీజలాల వాటా విషయంలో పదేళ్లుగా కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్రానికి ద్రోహం చేసిందని నిలదీసేందుకు వ్యూహాలను సిద్ధం చేసింది. మొత్తంగా మరోమారు అసెంబ్లీ వేదికగా నీటిమంటలు చూడబోతున్నాం. విభజన తరవాత రెండు రాష్ట్రాల్లో కలిసి పురోగించాలని అనుకున్నా..నీటి కయ్యాలతో రెండు రాష్ట్రాల మధ్య రాజకీయ నేతలు మంటలు పెట్టాలని చూస్తున్నారు. నదీ జలాలలను ఉపయోగించడంలో ఉమ్మడి ఎపిలో కాని, విడివడ్డాక కానీ పాలకులకు దూరదృష్టి లేకపోవడంతో రాజకీయాలు ముసురుకుంటున్నారు. వృధా జలాలలను కాపాడుకునే బదులు, ఇరు రాష్ట్రాల్లోనూ పాలకులు రాజకీయాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. పోలవరం పదేళ్లయినా పూర్తి కాలేదు. దీనిని ఇంకా సాగతీస్తున్నారు. జగన్ హయాంలో బటన్ నొక్కుడు, ప్యాలెల్‌లు కట్టడం, ఇసుక, మద్యం మాఫియాలతో గడిపారు. రాజధాని, పోలవరంలను పూర్తిగా విస్మరించారు. ఇప్పుడు చంద్రబాబు కూడా అదే పద్దతిలో పోలవరం ఇతర ప్రాజెక్టులు పూర్తి చేయకుండా బనకచర్ల తదితర ప్రాజెక్టులతో ప్రజల్లో విభేదాలు సృష్టించే ప్రయత్నాల్లో ఉన్నారు. తెలంగాణలో కెసిఆర్ హయాంలో కట్టిన కాళేశ్వరం కూలిపోవడం ఒక ఎత్తయితే దానిని నిర్వహించే స్థోమత



లేకుండా లక్షల కోట్లు వృధా చేశారు. ఇతర ప్రాజెక్టులను పూర్తి చేయలేదు. ఇలా దూరదృష్టి లేని పాలకుల వల్ల నీటి సమస్యలు వస్తున్నాయి. పోలవరం-నల్లమల లింక్ ప్రాజెక్టు లక్ష్యం గోదావరి జలాలనే కాదు కృష్ణా జలాలను సైతం కొల్లగొట్టడమే అని ఇప్పుడు బిఆర్ఎస్ వాదిస్తోంది. అయితే గతంలో జగన్ సిఎంగా ఉండగా రాయలసీమను రతనాల సీమ చేస్తామని కెసిఆర్ అన్న మాటలను మరచిపోరాదు. ఇప్పుడు ఆ దిశగానే ఏపీ సర్కారు ప్రణాళికలను రూపొందించుకుని ముందుకు సాగుతున్నది. పోలవరం-బనకచర్ల లింక్ ప్రాజెక్టులో చేసిన ప్రతిపాదనల్లో స్వల్ప మార్పులతో యథాతథంగా కొనసాగించడమే అందుకు నిదర్శనంగా నిలుస్తున్నదని బిఆర్ఎస్ వాదనగా ఉంది. ఇప్పటికే శ్రీశైలం నుంచి బనకచర్లకు దొడ్డిదారిలో నీటిని తరలించుకుపోతున్న ఏపీ.. అదే శ్రీశైలం బ్యాక్‌వాటర్ ఆధారంగా నిర్మించిన వెలిగొండ ప్రాజెక్ట్‌లోని ఓ భాగమైన నల్లమల సాగర్‌కు పోలవరం నుంచి నీటిని తరలించాలని పఎ÷-లాన్‌చేసిందన్నది బిఆర్ఎస్ నేతల ఆరోపణగా ఉంది. అంతేకాదు భవిష్యత్తులో బనకచర్ల లింక్‌ను కూడా పూర్తి చేస్తామని చెప్పకనే చెబుతున్నది. ఇందులో భాగంగా 200 టీఎంసీలు తరలించాలనుకున్న ఏపీ.. ఇప్పుడు పీఎన్ లింక్‌లోనూ అంతే మొత్తంలో నీటిని తరలించుకు పోనున్నది. పీఎన్ లింక్ ప్రాజెక్టు డీపీఆర్ తయారీకి ఇప్పటికే టెండర్లను పిలిచింది. లింక్‌లో భాగంగా పోలవరం కుడికాలువ నుంచి మొదటిదశలో ప్రకాశం బరాజ్‌కు, రెండో దశలో ప్రకాశం బరాజ్ నుంచి బొల్లాపల్లి రిజర్వాయర్‌కు జలాలను తరలించాల్సి ఉంటుంది. ప్రకాశం బరాజ్ నుంచి జలాలను ఈ రిజర్వాయర్‌కు తరలించే కాలువ నాగార్జునసాగర్ కుడికాలువను దాటుకొని వెళ్లాల్సి ఉంటుంది. నాగార్జునసాగర్ కుడికాలువ దాదాపు 202 కి.మీ పైగా ఉంటుంది. అందులో 80 కి.మీ పాయింట్ వద్ద పీఎన్ లింక్ కెనాల్, సాగర్ కుడికాలువలు కలుస్తాయి. ఏపీ సర్కారు గతంలోనే కుడికాలువను ఆ పాయింట్ నుంచి మరింత విస్తరించి బొల్లాపల్లి రిజర్వాయర్‌కు అనుసంధానిస్తామని వెల్లడించిందన్నది బిఆర్ఎస్ వర్గాలు చేస్తునన వాదన. నిజానికి ఇదంతా వృధా జలాల ఉపయోగమే అని ఎపి వాదిస్తోంది. ప్రస్తుతం మాత్రం పీఎన్ లింక్ కెనాల్‌ను సాగర్ కుడికాలువతో కలుపబోమని, అక్విడెక్ట్ ద్వారా జలాలను తరలిస్తామని చెబుతున్నది. పరిమితులకు మించి పోలవరం కుడి కాలువ, పోతిరెడ్డిపాడు కాలువల తదితర నిర్మాణాలు, వివిధ ప్రాజెక్టులతో చేసిన అనుసంధానాల వల్ల ఎపి జలదోపిడీ చేస్తున్నా అధికార కాంగ్రెస్ పట్టించుకోవడం లేదన్నది ఆరోపణ. భవిష్యత్‌లో గోదావరి జలాలనే కాదు సాగర్ నుంచి కృష్ణా జలాలను కూడా బొల్లాపల్లి రిజర్వాయర్‌కు తరలించే అవకాశమున్నది. ప్రస్తుతం బొల్లాపల్లి రిజర్వాయర్‌ను 173 టీఎంసీలతో చేపడుతున్నా, భవిష్యత్‌లో 400 టీఎంసీలకు పెంచుకునే వెసులుబాటు ఉందని అంటోంది. బొల్లాపల్లితో అనుసంధానిస్తే కృష్ణాకు సంబంధించి అతిపెద్ద రిజర్వాయర్ ఏపీకి అందుబాటులోకి వస్తుంది. ఈ నేపథ్యంలోనే పీఎన్ లింకుతో అనుసంధానించేందుకు ఏపీ లోపాయికారీగా ప్రణాళికలను సిద్ధం చేస్తున్నది. సూటిగా చెప్పాలంటే కృష్ణా జలాలకు సాగర్ నుంచి కూడా గండికొట్టే అవకాశం ఏపీకి దక్కుతుందని బిఆర్ఎస్ వాదనగా ఉంది. ఇదే అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించడం ద్వారా ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడమే గాకుండా నిలదీయాలన్నది బిఆర్ఎస్ వ్యూహంగా ఉంది. ఇప్పటికే పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటరీ ద్వారా ఏపీ ఏటా కేటాయింపులకు మించి కృష్ణా జలాల దోపిడీకి పాల్పడుతున్నది. చెన్నైవాసుల దాహం తీర్చేందుకు మానవతా దృక్పథంతో కృష్ణా బేసిన్‌లోని నాటి కర్నాటక, మహారాష్ట్ర, ఉమ్మడి ఏపీ రాష్ట్రం 5 టీఎంసీల చొప్పున 15 టీఎంసీల నీటిని అందివ్వాలని ఒప్పందం కుదిరింది. ఆ నీటి సరఫరా బాధ్యతను కృష్ణా బేసిన్‌లో దిగువన ఉన్న ఉమ్మడి ఏపీ ప్రభుత్వానికి కట్టబెట్టాయి. మిగుల జలాల నుంచి ఏటా ఒప్పందం మేరకు నీటిని చెన్నైకి ఇవ్వాల్సి ఉంది. అంతవరకు బాగానే ఉన్నా ఆచరణలో మాత్రం పెద్దన్నపాత్ర ముసుగులో చెన్నైకి తీరని ద్రోహాన్ని తలపెట్టడం మొదలుపెట్టింది. ఉమ్మడి పాలకులు కృష్ణా జలాలను జలదోపిడీకి తెరలేపారన్నది వాదన. ఇప్పటివరకు శ్రీశైలం నుంచే కృష్ణాజలాలను కొల్లగొడుతున్న ఏపీ, ప్రస్తుతం సాగర్ నుంచి కూడా కృష్ణా జలాలను మళ్లించేందుకు సిద్ధమైందన్న వాదనతో బిఆర్ఎస్ ముందుకు వస్తోంది. ఈ క్రమంలో అసెంబ్లీలో అటు అధికార, విపక్షాల మధ్య నీటి మంటలు చెలరేగనున్నాయి.

# చలి గుప్పిట్లో తెలుగురాష్ట్రాలు

## పలుచోట్ల పొగమంచుతో ఇబ్బందులు

హైదరాబాద్, **జనవరి01,(రిపబ్లిక్ న్యూస్)::**

ఏపీ, తెలంగాణా రాష్ట్రాలు చలి గుప్పిట్లో చిక్కుకున్నాయి. ఎన్నడూలేని విధంగా గత నెలరోజుల నుంచి ఏజెన్సీ ప్రాంతాల్లో చలి తీవ్రత పెరిగిపోవడంతో ప్రజలు వణికిపోతున్నారు. ప్రస్తుతం.. తెలంగాణ వ్యాప్తంగా సాధారణం కంటే 3 నుంచి 5 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవు తున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో దట్టమైన పొంగమంచు కురియడంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. హైదరాబాద్‌లో నూతన సంవత్సరం రోజు మంచుదుప్పటి పరచుకుంది. దీంతో ఉదయం 9 గంటలు దాటినా సూరీడు దర్శనమివ్వలేదు. ఉమ్మడి మెదక్, రంగారెడ్డి, ఆదిలాబాద్ జిల్లాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. కోహిర్, సిర్పూర్ ప్రాంతాల్లో నెల రోజులుగా 5 నుంచి 6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవు తున్నట్లు అధికారులు తెలిపారు. ఆసిఫాబాద్, మంచిర్యాల, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, జనగాం, మెదక్, రంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో చలి తీవ్రత బాగా పెరిగిపోయింది. నగర శివారు ప్రాంతాల్లోనూ పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. అక్కడి ప్రాంతాల్లో 8 నుంచి 12



డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఇక.. ఆంధ్రప్రదేశ్ లోని పలు జిల్లాల్లో విపరీతమైన చలి ప్రభావం కనిపిస్తోంది. రాబోయే మూడు రోజుల్లో కొస్తాంధ్ర, యానాం, రాయలసీమలోని కొన్ని ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 2-3 డిగ్రీల సెల్సియస్‌కు తగ్గే అవకాశమున్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. దక్షిణ తీర ప్రాంతాల్లోనూ కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు పడే అవకాశముందని ఐఎండీ అంచనా వేస్తోంది. జనవరి 1 తర్వాత వాతావరణంలో చాలా మార్పులు ఉండే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. కొన్ని ప్రాంతాల్లో మధ్యాహ్నం కూడా విపరీతంగా చలి తీవ్రత కనిపిస్తోంది. ఉత్తర భారతదేశం నుంచి చల్లటి పవనాలు వీడయడం వల్లనే ఉష్ణోగ్రతలు తగ్గాయని ఐఎండీ పేర్కొంది.

# కొత్త ఏడాదిలోనూ ధరల పెరుగుల

## స్వల్పంగా పెరిగిన బంగారం..తగ్గిన వెండి



హైదరాబాద్, **జనవరి01,(రిపబ్లిక్ న్యూస్)::** కొత్త సంవత్సరం తొలి రోజునే బంగారం ధరల్లో పెరుగుదల కనిపించింది. గత మూడు రోజుల బేరిష్ ట్రెండ్‌కు బ్రేకులు చెబుతూ గురువారం పసిడి ధర స్వల్పంగా పెరిగింది. గుడ్ రిటర్న్ వెబ్‌సైట్ ప్రకారం, గురువారం ఉదయం 11.00 గంటల సమయంలో 24 క్యారెట్ 10 గ్రాముల పసిడి ధర నిన్నటితో పోలిస్తే స్వల్పంగా పెరిగి రూ.1,35,060కు చేరుకుంది. ఇక 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర కూడా సుమారు రూ.150 మేర పెరిగి రూ.1,23,800కు చేరుకుంది. వెండి ధర మాత్రం మరింతగా తగ్గింది. కిలో వెండి రేటు నిన్నటితో పోలిస్తే సుమారు రూ.1000 మేర తగ్గి రూ.2,38,000కు చేరుకుంది. సుంకాల ప్రభావం, ఫెడ్ వడ్డీ రేటు కోతపై పెరుగుతున్న అంచనాలు, కేంద్ర బ్యాంకుల పసిడి కొనుగోళ్లు వంటివి బంగారానికి మళ్లీ డిమాండ్ పెంచుతున్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. అయితే, నేడు ట్రేడింగ్ ఓ మోస్తరుగా ఉండటంతో బంగారం, వెండి ధరల్లో హెచ్చుతగ్గులు కూడా ఆ మేరకు పరిమితమయ్యే అవకాశం ఉందని అంటున్నారు. అయితే రోజులు గడిచే కొద్దీ మళ్లీ వీటి ధరలు మళ్లీ పెరగడం పక్కా అని చెబుతున్నారు.

# మనీలాండరింగ్ కేసులో ఇడి దాడులు

## అండర్ అండర్ వరల్డ్ డాన్ ఇందర్జీత్ సింగ్ ఇంట్లో సోదాలు

## భారీగా లెక్క చూపని బంగారం, వజ్రాలు, నగదు పట్టివేత



న్యూఢిల్లీ,జనవరి1:

: మనీలాండరింగ్ కేసుకు సంబంధించి స్వర్వప్రియ విహార్ ప్రాంతంలో ఉన్న అండర్ వరల్డ్ డాన్ ఇందర్జీత్ సింగ్ యాదవ్, అతని అనుచరుల ఇండ్లపై ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ సోదాలు నిర్వహించింది. ఈ సోదాల్లో కళ్లు చెదిరేలా డబ్బులు, బంగారు నగలు బయటపడ్డాయి. లెక్కల్లో చూపించని రూ.5 కోట్ల నగదు, రూ.8 కోట్ల విలువైన బంగారు, వజ్రాలు ఉన్న సూట్‌కేసు,35 కోట్ల రూపాయల విలువైన ఆస్తి పత్రాలను స్వాధీనం చేసుకున్నారు అధికారులు. ఈ మొత్తం కలిపి సుమారు రూ.48 కోట్ల రూపాయల వరకు ఉంటుందని ఈడీ తెలిపింది. ప్రస్తుతం అమన్ కుమార్, ఇందర్జీత్ సింగ్ పరారీలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. కొంతమంది రాజకీయ నాయకుల అండతో ఇందర్జీత్ ప్రైవేట్ ÷నాన్షియర్లు, బిల్డర్లు, కాంట్రాక్టర్లను బెదిరిస్తూ డబ్బులు కూడబెట్టినట్లు సమాచారం. ఇందర్జీత్ సింగ్ జంఇ కేంద్రంగా కార్యాకలాపాలు కొనసాగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సోదాల సందర్భం గా డబ్బును లెక్కించడానికి బ్యాంక్ అధికారులు కౌంటింగ్ మిషన్ తెప్పించినట్లు తెలుస్తుంది. సందర్జీత్ యాదవ్,అతని అనుచరులపై హర్యానా, యూపీ రాష్ట్రాల్లో 15 కి పైగా ఎఫ్ఐఆర్ లు నమోదయ్యాయి. అక్రమ ఆయుధాలు కలిగి ఉన్నాడన్న కారణంగా ఆయుధాల చట్టంతో పాటు ఇతర కేసులు నమోదు చేసి, చార్జిషీట్లు కూడా దాఖలు చేశారు అధికారులు. ప్రస్తుతం ఈ డబ్బుల, నగలకు సంబంధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# రాజస్థాన్‌లో ఉగ్రకుట్ర భగ్నం

## 150 కేజీల అమ్మోనియం నైట్రేట్ సీజ్

జయపుర,జనవరి1:రాజస్థాన్‌లో ఉగ్రవాదులు భారీ ఉగ్రకుట్రకు పన్నాగం పన్నారు. పెద్ద స్థాయిలో బాంబు పేలుళ్లకు ప్లాన్ చేశారు. అయితే, పోలీసులు అప్రమత్తం అవ్వటంతో ఉగ్రకుట్ర భగ్నం అయింది. టోంకోలో ఓ మారుతీ కారులో తరలిస్తున్న 150 కేజీల అమ్మోనియం నైట్రేట్‌ను పోలీసులు సీజ్ చేశారు. నిందితులు ఎంతో తెలివిగా ఎవ్వరికీ అనుమానం రాకుండా ఉండేందుకు యూరియా బస్తాల్లో అమ్మోనియం నైట్రేట్‌ను తరలించడానికి ప్రయత్నించారు. అమ్మోనియం నైట్రేట్‌తో పాటు 200 దాకా ఎక్స్‌ఎ÷-లోజివ్ బ్యాటరీలు, 1100 మీటర్ల పొడువైన వైర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు అనుమానితులను అరెస్ట్ చేశారు. వారిని సురేంద్ర, సురేంద్ర మోచీగా గుర్తించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# కడప పెరిగింది..

# కూటమి మార్క్ పాలన

**జనవరి01,(రిపబ్లిక్ న్యూస్)::** ఏపీలో అతి పెద్ద జిల్లా ఏది అంటే వైఎస్సార్ కడపనే ఇపుడు చెప్పుకోవాలి. తాజాగా టీడీపీ కూటమి ప్రభుత్వం కొత్తగా రెండు జిల్లాలను ఏర్పాటు చేసింది. అవి మార్కాపురం, పోలవరంగా ఉన్నాయి. అలాగే అయిదు రెవిన్యూ డివిజన్లు కొత్తగా ఆవిర్భవించాయి. అలాగే నియోజకవర్గాలలో మండలాల్లో మార్పులు చేర్పులు చేశారు. దాంతో గతంలో అతి పెద్ద జిల్లాగా ఉన్న అనంతపురం తాజా మార్పులతో తన నంబర్ వన్ ప్లేస్ కోల్పోయింది. ఆ స్థానంలోకి కడప జిల్లా వచ్చింది.




**రాజంపేట విలీనంతో :**

వైఎస్సార్ కడప జిల్లాలో రాజంపేట నియోజకవర్గం కలవడంతో అత్యధిక మండలాలు కలిగిన జిల్లాగా వైఎస్ఆర్ కడప జిల్లా నిలిచింది. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన జిల్లాల పునర్విభజన లో భాగంగా అన్నమయ్య జిల్లాలోని రాజంపేట నియోజకవర్గం లోని నాలుగు మండలాలు రాజంపేట, నందలూరు, వీరబల్లె, సుండుపల్లె జిల్లాలో విలీనమైనట్లుగా అధికారులు తెలిపారు. ప్రస్తుతం 40 మండలాల తో రాష్ట్రంలోనే అత్యధిక మండలాలు గల జిల్లాగా నిలిచిందని అన్నారు. ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ విడుదల చేసింది.విలీనంతో పెద్ద జిల్లాగా కడప :రాజకీయంగా చూస్తే కడప జిల్లా వైసీపీ పట్టు ఉందని చెబుతారు. అలాంటి చోట కొత్త జిల్లాల మార్పు చేర్పులలో భాగంగా ఏకంగా పెద్ద జిల్లా చేయడం విశేష పరిణామం అంటున్నారు. ఇది కూటమి ప్రభుత్వం మార్క్ పాలనగా అంటున్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు అన్ని జిల్లాలు ఎటు వంటి వివక్ష లేకుండా అభివృద్ధి చేయాలన్నది ప్రభుత్వం ఉద్దేశ్యమని కూటమి నేతలు చెబుతున్నారు. అందులో భాగమే ఇపుడు కడప జిల్లాలో అధిక మండలల కూర్పు జరిగింది అని గుర్తు చేస్తున్నారు.లోకల్ బాడీ ఎన్నికల్లో :మరో వైపు చూస్తే 2026లో మండల ఎన్నికలు జెడ్పీటీసీ ఎన్నికలు జరగనున్నాయి. మరి ఎక్కువ మండలాలు ఉన్న కడప జిల్లాలో ఎవరికి ఎక్కువ సీట్లు దక్కుతాయన్నది కూడా చర్చగా ఉంది. ఏది ఏమైనా పాలనాపరంగా సరైన నిర్ణయం తీసుకున్నమని ప్రజామోదంతోనే తమ పాలన సాగుతుందని చెప్పడానికి ఇది ఒక ఉదాహరణ అని కూటమి నేతలు అంటున్నారు.

# రాయికల్ పోపా ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

---ఉత్తమ అవార్డు అందుకున్న రాష్ట్రస్థాయి సహకార సంఘ సీఈఓ రవికుమార్ను శాలువాతో సన్మానించారు



**రాయికల్ పట్టణం జనవరి 01( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని మార్కండేయ దేవాలయ ఆవరణలో గురువారం పద్మశాలి అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్స్ అసోషియేషన్ పోపా ఆద్వర్యంలో నూతన సంత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ సహకార సంఘం అవార్డు అందుకున్న సిఈఓ రవికుమార్ ను సంఘ సభ్యులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దాసరి రామస్వామి, దాసరి కృష్ణహరి, సిరిపురం మహేష్, మాచర్ల స్వప్న, కడకుంట్ల జగదీశ్వర్, ఎలిగేటి నరేష్, కస్తూరి శివానందం, కడకుంట్ల అభయ్ రాజ్, వినోద్, దావాన్పల్లి సురేందర్, కటకం మధుసూదన్, మాచర్ల మహేష్, తాటిపాముల రమేష్, సామల్ల రాజ్ కిరణ్, సింగని నరేష్, ఉడుత రమేష్, కస్తూరి సతీష్, ఉషకోల రాము తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల పట్టణం వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు








**రాయికల్ పట్టణం జనవరి01( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం కల వేంకటేశ్వర స్వామి దేవాలయములో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా నేడు గోపికలు అందరూ కాత్యాయని వ్రతము చేయడానికి కృష్ణున్ని మార్గ దర్శకునిగా చేసుకోవడానికి నందగోప భవనము ముందుకి కృష్ణ దర్శనార్తమై బయలు దేరుతారు ఈ కార్యక్రమము ఆలయ అర్చకులు బిర్నశీది నర్సింహా చారి చే నిర్వహించ బడినది ఇట్టి కార్యక్రమం లో ఆలయ ఛైర్మన్ ఎతిరాజం నర్సయ్య, ధర్మకర్తలునేతి శ్రీనివాస్, కటుకం దివాకర్, కోట గంగాధర్, గొడికె రాములు, చిలువేరి విజయ్ కుమార్, శ్రీమతి చిట్యాల పద్మ మరియు విక్రమ్, పెడివెల్లి నర్సయ్య, ఆండాళ్ గోష్ఠి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు

# సంగారెడ్డి డి ఎం హెచ్ ఓ వసంత్ రావు గారిని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియపరచిన మెదక్ జిల్లా ప్రజా రిపబ్లిక్ స్టాపర్ నియోజకవర్గం యువకులు



**మెదక్**

సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి డి ఎం హెచ్ ఓ గా బాధ్యతలునిర్వహిస్తున్న వసంత్ కుమార్ గారిని ఆస్పటల్ లో ఆయన చాంబర్లో కలిసి శాలువాతో సన్మానిస్తూ బొకేను అందజేస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రులలో ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకుంటానని ఎక్కడ ఏ ఆసుపత్రిలో సమస్యలు ఉన్న నన్ను సంప్రదించండి అని ఆయన కొనియాడా రు అదే కాకుండా కొన్ని ఆసుపత్రులలో సిబ్బంది కొరత కావచ్చు సిబ్బంది సరైన విధుల్లో ఉండకపోవచ్చు సర్దుబాటు చేసేప్రయత్నంలో నేను ముందుంటానని ఆయన తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో చెన్నగళ్ల నరసింహులు విజయ్ కుమార్ పోచయ్య తదితరులు పాల్గొన్నారు

# వైష్ణవి మాత ఆలయంలో త్రయోదశి పూజలు



**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 01 రిపబ్లిక్ న్యూస్**

చౌడేపల్లి మండలం పుదిపట్ల గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో నూతన సంవత్సరం త్రయోదశి సందర్భంగా అమ్మవారికి ఉదయమే ఆలయ అర్చకురాలు పంచామృత అభిషేకం చేసి రంగురంగు పూలతో అమ్మవారిని అలంకరించారు. పుంగనూరు చౌడేపల్లి చుట్టుపక్కల గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. ఈ రోజు ఉభయ దారులుగా బండ్ల పల్లెకు చెందిన కృష్ణారెడ్డి సుమిత్రలు వ్యవహరించారు. ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మదేవేందర్ రెడ్డి.



**మెదక్ జిల్లా ప్రతినిధి జనవరి 1 ( రిపబ్లిక్ న్యూస్)**

మెదక్ జిల్లా హవెలిఘనపూర్ గ్రామ ఉప సర్పంచ్ వడ్ల.రాజు జన్మదిన వేడుకలు గురువారం హవెలిఘనపూర్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదినం వేడుకల్లో మాజీ డిప్యూటీ స్పీకర్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం.పద్మ దేవేందర్ రెడ్డి పాల్గొని మండల నాయకులతో కలసి ఉప సర్పంచ్ రాజుతో కేక్ కట్ చేయించి తినిపించే జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా పద్మ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ...గ్రామ పాలకవర్గం మంచి పేరు తెచ్చుకునేలా పనిచేయాలని సూచించారు. ఇప్పుడు ఉన్నది ప్రతిపక్ష పార్టీలో అయినా రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని అన్నారు. నిరంతరం గ్రామంలో తిరుగుతూ సమస్యలు పరిష్కరిస్తూ,గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని సర్పంచ్ వార్డు సభ్యులకు సూచించారు. ఇందుకు తమ వంతు సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు.ఈ సందర్భంగా మండల నాయకులు పద్మ దేవేందర్ రెడ్డి గారికి నూతన సంవత్సరం శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలోహవెలిఘనపూర్, గ్రామ సర్పంచ్ మేకల సాయిలు, వార్డు సభ్యులు లావణ్య, దండు స్వప్న, కమ్మరి ఆంజనేయులు, రాణి, గణపతి,బత్తుల వెంకటేశం, కుర్మ అంజమ్మ, మన్నె శ్రీనివాస్, ఎర్ర దేవయ్య,మెదక్ మండల పార్టీ అధ్యక్షులు ఎం అంజా గౌడ్, నాయకులు కొత్తపల్లి. కిష్టయ్య, రామచంద్రారెడ్డి, కిష్టయ్య, కుర్మ పోచయ్య, లక్ష్మీనారాయణ, మోహన్ గౌడ్,సత్యం గౌడ్,నరేందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, సిద్దు, ఎల్లప్ప, అజయ్, వడ్ల. నాగరాజు, నల్ల రాజు, రమేష్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చల్లా రామకృష్ణారెడ్డి 5వ వర్ధంతి సందర్బంగా నివాళి అర్పించిన కుటుంబ సభ్యులు





**అవుకు జనవరి 01 రిపబ్లిక్ (న్యూస్)**

రాజకీయాల లో ప్రముఖ వర్ధమాన రాజకీయ నాయకుడు మరియు సామాజిక సేవకుడు అయిన చల్లా రామకృష్ణారెడ్డి గారి 5వ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులు, మరియు అభిమానులు పూలమాల వేసి నివాళులు అర్పించారు.వారు గడిపిన జీవితమంతా ప్రజల కోసం, సమాజం కోసం ఎంతో కష్టపడి పనిచేశారు. ఆయన దార్శనికత, నాయకత్వం మరియు ప్రజల పట్ల చూపిన ప్రేమ అన్ని తరాల వారికి ప్రేరణ ఇచ్చింది. 5వ వర్ధంతి సందర్భంగా, రామకృష్ణారెడ్డి గారి కృషి మరియు ఆయన పేరును జ్ఞాపకం చేసుకుంటూ, ఆయన్ని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆయన కుటుంబ సభ్యులు, చల్లా రాజశేఖర్ రెడ్డి,చల్లా సూర్య ప్రకాశ్ రెడ్డి, చల్లా భాస్కర్ రెడ్డి, చల్లా అమర్నాథరెడ్డి, చల్ల విగ్నేశ్వర్ రెడ్డి, దుగ్గిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రఘునాథరెడ్డి, చరణ్ రెడ్డి, చైతన్య రెడ్డి, విక్రాంత్ రెడ్డి , మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారందరూ ఆయన సేవలను ప్రశంసిస్తూ, ఆయన ఆశయాలను కొనసాగించేందుకు సంకల్పించారు.అందులో భాగంగా, పలు జ్ఞాపక చిహ్నాలు, అభినందనాలు ఇచ్చి, ఆయన జీవితాన్ని, ఆయన చాటుకున్న మార్గాన్ని ఆయన చెప్పిన మాటలను అనుసరిస్తూ నిత్యం ప్రజలతో మమేకమై నడుచుకుంటామని చల్లా విజ్ఞేశ్వర రెడ్డి చెప్పుకొచ్చారు

# నియోజకవర్గ అభివృద్ధి శూన్యం

**కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌని ప్రతాప్ రెడ్డి హెచ్చరిక -ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలను కాలువ నిలబెట్టుకోవాలి**



**అనంతపురం ప్రతినిధి, జనవరి 01, (రిపబ్లిక్ న్యూస్):**

రాయదుర్గం నియోజకవర్గ అభివృద్ధి శూన్యమని, గత ఎన్నికల ప్రచారంలో భాగంగా కాలువ శ్రీనివాసులు ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌని ప్రతాప్ రెడ్డి హెచ్చరించారు. అందులో భాగంగా 2024 జూన్ 4 న రెండవసారి శాసనసభ్యులుగా ఎన్నికైనప్పటి నుంచి గత 575 రోజులుగా ఏదైనా మంచి పని జరిగింది అంటే అది ఒక్క గోనభావి బాలికల ఆశ్రమ పాఠశాలకు మాత్రమేనని రాయదుర్గం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌని ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు. అందులో భాగంగా గుమ్మగట్ట మండలం గోనబావి బాలికల ఆశ్రమం పాఠశాలకు 12.27 కోట్లు రూపాయలు మంజూరు చేయించిన రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు గారికి కృతజ్ఞతాభి వందనాలు తెలియజేశారు.సర్వజనాసుపత్రికి వంద పడకల నూతన భవన నిర్మాణం ఏర్పాటు ఎక్కడఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తను గతంలో చేసిన 50 వారాల సెల్ఫీ చాలెంజ్ లో భాగంగా మొట్టమొదట గోనభావి బాలికల ఆశ్రమం గురించి మాట్లాడానని అందులో భాగంగా ఈ రూ.12 కోట్ల 27 లక్షలు విడుదల కావడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అధికారంలోకి రావడానికి తాను మళ్ళీ శాసనసభ్యులుగా ఎన్నుకోబడడానికి కాలువ శ్రీనివాసులు చేసిన 50 వారాల సెల్ఫీ చాలెంజ్ ని వారికి గుర్తు చేస్తూ గతంలో నేను ఎన్నో వీడియోలు రిలీజ్ చేశానన్నారు. అందులో ముఖ్యంగా రాయదుర్గం పట్టణంలో వంద పడకల సర్వజనాసుపత్రికి సంబంధించి నూతన భవన నిర్మాణం గత కొన్ని సంవత్సరాలుగా ఆగిపోవడం వల్ల వేలాదిమంది ప్రభుత్వాసుపత్రికి వెళ్లే పేషెంట్లు ఎన్నో రకాల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోందని తెలిపారు. అయితే ఆసుపత్రికి రావాల్సిన మిగతా నిధుల్ని కూడా వెంటనే తీసుకువచ్చి హాస్పిటల్ భవనాన్ని పూర్తిచేసి 100 పడకులను వాడుకొనే విధంగా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.మాల్యం బ్రాంచ్ కెనాల్ ను పూర్తి చేయండిమల్లాపురం లేఔట్ లోని టిడ్కో ఇల్లు, భైరువాతిప్ప ప్రాజెక్టుకు రావలసిన జలాలకు కావలసిన నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. గుంతకల్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కు నిర్మాణం చేపట్టడానికి కావాల్సిన నిధులను 36సి ప్యాకేజీ కింద మాల్యం బ్రాంచ్ కెనాల్ ను పూర్తి చేయడానికి కావలసిన నిధులను, రాయదుర్గం పట్టణంలో కనేకల్ రోడ్ లో ఉన్న రైల్వే బ్రిడ్జి, అనంతపురం రోడ్ లో ఉన్న రైల్వే బ్రిడ్జి నిర్మాణాన్ని కూడా సాధ్యమైనంత నిధులను తీసుకువచ్చి వెను వెంటనే పూర్తి చేయాలని సూచించారు. వీటితోపాటు 50 వారాల సెల్ఫీ చాలెంజ్ లో భాగంగా కాలువ శ్రీనివాసులు ఏమైతే అధికారంలోకొస్తే కొన్ని కోట్ల నిధులు తీసుకువచ్చి రాయదుర్గం నియోజకవర్గం వ్యాప్తంగా అభివృద్ధిని పూర్తి చేసి చూపిస్తాను అన్న ప్రతి ఒక్క సెల్ఫీ చాలెంజ్ ను మిగిలిన మూడున్నర సంవత్సరాల కాలంలోనే పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని రాయదుర్గం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ గౌని ప్రతాపరెడ్డి పిలుపునిచ్చారు.

# మాండ్ర.శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్త.జయసూర్య లకు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసిన వేంపెంట మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ













**పాములపాడు జనవరి 1 రిపబ్లిక్ న్యూస్:-**

పాములపాడు మండలంలోని, వేంపెంట గ్రామం నుండి భారీగా కార్యకర్తలతో అల్లూరు కి బయలుదేరి అక్కడ నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇంచార్జ్ మాండ్ర.శివానంద రెడ్డి, ఆయన సతీమణి మాండ్ర.ఉమాదేవి, నందికొట్కూరు నియోజకవర్గం శాసనసభ్యులు గిత్త.జయసూర్య లకు సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు తరపున వేంపెంట గ్రామ మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ కలిసి శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలు చేతికి అందించి నూతన సంవత్సరం-2026 శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సింగపూర్ నుండి అంతర్జాతీయ సమాజ సేవకుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో, మరియు భవిష్యత్తులో మన పెద్దలు మాండ్ర.శివానందరెడ్డి, ఆయన సతీమణి మాండ్ర.ఉమాదేవి, ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, నందికొట్కూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాండ్ర.సురేంద్రనాథ్ రెడ్డి లు మరియు మా వేంపెంట గ్రామ, నియోజవర్గ, మన రాష్ట్ర పరిధిలందరూ రాజకీయాలకతీతంగా, కులవతాలకతీతంగా, మతసామరస్యంతో, మానవత్వంతో కలిసిమెలిసి సుఖ సంతోషాలతో అన్నదమ్ములుగా జీవించాలని ఆ దేవుని ప్రార్థిస్తూ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ బోనపల్లె సత్యరాజు, నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ (డీసీ) ఆల్ఫ్రెడ్,మాజీ ఎంపీటీసీ శివకుమార్, బూత్ కన్వీనర్ బోనపల్లె వినయ్ కుమార్, బొమ్మ రాజేష్, వేమా రెడ్డి,యువరాజు, భాస్కర్, రత్నాకర్ చిన్నస్వామి ఆచారి, సుబ్బారావు, ముద్దపాటి ప్రసాద్, నంబర్ లక్ష్మన్న,రమేష్ రెడ్డి, జీవన్న, నాగేశ్వర్ నాయక్, జనసేన శేషు, మహానంది,జనార్ధన్ నాయక్, రాముడు, కుటుంబరావు,గోవిందయ్య ఆచారి, పక్కిరయ్య, నారాయణ, సుధాకర్, దూదేకుల హుస్సేన్, రామచంద్రుడు, ఆంథోనీ, కిరణ్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# అడవుల సంరక్షణ అందరి బాధ్యత...

## ఎఫ్ డి విజయ్ కుమార్



**మహానంది, జనవరి1,( రిపబ్లిక్ న్యూస్).** అడవులను రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నాగార్జున సాగర్ అబయారణ్య ఫీల్డ్ డైరెక్టర్ విజయ్ కుమార్ అన్నారు. గురువారం మహానంది లోని అటవీ పర్యావరణ కేంద్రాన్ని ఫిల్డ్ డైరెక్టర్ పునప్రారంభించారు. గతంలో స్థానికులతో పాటు మహానంది కి వచ్చే భక్తులకు అడవులపై, అడవిజంతువులపై అవగాహన కల్పించే విదంగా రూపొందించిన చిత్రీకరణల ను ఏర్పాటు చేశారు. అయితే నిధుల కొరత వల్ల గత కొన్ని సంవత్సరాలుగా మూతపడింది. విషయం తెలుసుకున్న ఆయాన ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రత్యేక చొరవతో పునప్రారంభం చేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నల్లమలలో ప్రస్తుతం 87 పెద్ద పులులు వున్నట్లు తెలిపారు. త్వరలో పులుల లెక్కింపు ప్రారంభిస్తామన్నారు. ఆయుధాలపై శిక్షణ ఇస్తామన్నారు. సిబ్బంది కొరత వుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల డివిజనల్ ఫారెస్ట్ అధికారి అనురాగ్ మీనా, నంద్యాల, చలమ రేయింజ్ అధికారులు నాజిర్ జా, ఉదయ్ దీప్, మహానంది డి ఆర్ ఓ హైమావతి, తదితరులు వున్నారు.

# మహానంది లో ఫారెస్ట్ డైరెక్టర్ పూజలు





**మహానంది, జనవరి1, (రిపబ్లిక్ న్యూస్).** మహానంది పుణ్యక్షేత్రం లో నంద్యాల ఫారెస్ట్ డైరెక్టర్ విజయకుమార్ పూజలు నిర్వహించారు. గురువారం స్వామివారి దర్శనానికి వచ్చిన వారికి స్థానిక డిప్యూటీ రేయింజ్ అధికారి హైమావతి స్వాగతం పలికారు. అనంతరం శ్రీకామేశ్వరీ దేవి సహిత మహానందీశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆనవాయితి ప్రకారం కళ్యాణ మండపంలో వేదపండితులు రవిశంకర్ అవధాని వేదమంత్రోచ్చారణ మధ్య దేవస్థానం సూపర్డెంట్ శశిధర్ రెడ్డి కండువా కప్పి స్వామివార్ల ప్రసాదాన్ని అందజేశారు. వారివెంట రేయింజ్ అధికారులు నాజిర్ జా, ఉదయ్ దీప్, తదితరులు వున్నారు.

## మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి, తులసిరెడ్డిలకు

# జయభారత్ రెడ్డి శుభాకాంక్షలు.

**మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఆర్సీడీఎస్ నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ జయ భారత్ రెడ్డి.**






**నంద్యాల బ్యూరో, జనవరి 01,(రిపబ్లిక్ న్యూస్):**నూతన సంవత్సర ప్రారంభాన్ని పురస్కరించుకుని నంద్యాల పట్టణంలో రాజకీయ కోలాహలం నెలకొంది. రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ నంద్యాల అసెంబ్లీ కన్వీనర్ (ఆర్ సి డి ఎస్) జయభారత్ రెడ్డి ఇడమ కంటి గురువారం పట్టణంలోని ప్రముఖ నాయకులను మర్యాదపూర్వకంగా కలుసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ముందుగా నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డిని వారి నివాసంలో జయభారత్ రెడ్డి కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం తెదేపా రాష్ట్ర కార్యదర్శి, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసి రెడ్డి కార్యాలయంలో జయ భారత్ రెడ్డి తులసి రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన సంవత్సర సందర్భంగా

# బోయకొండపై పెరిగిన భక్తుల రద్దీ





**చౌడేపల్లి ప్రతినిధి జనవరి 01 రిపబ్లిక్ న్యూస్** పుంగనూరు నియోజకవర్గం చౌడేపల్లి మండలం లోని శక్తి క్షేత్రం శ్రీ బోయకొండ గంగమ్మ తల్లి ఆలయంలో నూతన సంవత్సరం త్రయోదశి సందర్భంగా అభిషేకం చేసి, అమ్మవారిని అలంకరించారు. నూతన సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో వచ్చినట్లు కార్య నిర్వహణధికారి మరియు ఉప కమిషనర్ ఏకాంబరం తెలిపారు. తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, తమిళనాడులో మంచి అధిక సంఖ్యలో భక్తుల దర్శించుకున్నారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు క్యూ లైన్ లు అన్ని భక్తులతో నిండిపోయాయి. వివిధ క్యూలైన్లో ప్రాంతాల్లో వివో ఏ సంవత్సరం పర్యటించి వసూలు సమకూర్చారు. అది దృష్టిలో ఉంచుకుని ఇకపై ఆన్లైన్లో దర్శనం టికెట్లు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఆలయ అధికార అర్చక సిబ్బంది భక్తులకు సేవలందించారు.

# కళారాధన,దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ రవి కృష్ణ

## డాక్టర్ రవి కృష్ణ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన వివిధ రంగాల వ్యక్తులు





**నంద్యాల బ్యూరో, జనవరి 01,(రిపబ్లిక్ న్యూస్):**ఆంగ్ల నూతన సంవత్సరాది పురస్కరించుకుని గురువారం స్థానిక కళారాధన, దివ్యాంగుల సంక్షేమ సంఘం, ఐఎంఏ, లయన్స్ క్లబ్, క్రీడా సమాఖ్య కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యాలయానికి వచ్చిన వారికి మిఠాయిలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, కళారాధన వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, నంద్యాల జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు, శ్రీ సుంకుల పరమేశ్వరి దేవస్థానం చైర్మన్, వీధి వ్యాపారస్తుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు,వివిధ క్రీడా సంఘాలకు అధ్యక్షులు గా సేవలందిస్తున్న డాక్టర్ రవి కృష్ణ ఈ సందర్భంగా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. 2026వ సంవత్సరంలో ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. దివ్యాంగులకు చేయూతనివ్వమని, క్రీడలను ప్రోత్సహించమని, కళ లను ఆదరించమని కోరారు. వైద్యులు, ఉపాధ్యాయులు, పాత్రికేయులు,దివ్యాంగులు,క్రీడాకారులు,కళాకారులు,వివిధ రంగాలకు చెందిన వ్యక్తులు, ఐఎంఏ, లయన్స్ క్లబ్, జిల్లా దివ్యాంగుల సంక్షేమ సంఘం,వీధి వ్యాపారస్తుల సంఘం,టీవీ టెక్నీషియన్స్ సంఘం,వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు డాక్టర్ రవి కృష్ణను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# జాతీయ రోడ్డు భద్రతా మాసం-2026 ప్రారంభం

## జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి

**నంద్యాల బ్యూరో, జనవరి 01,(రిపబ్లిక్ న్యూస్):**
ప్రతి పౌరుడు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించడమే నిజమైన రోడ్డు భద్రత అని, ప్రజల సహకారం మరియు సమిష్టి కృషితోనే సురక్షిత రహదారులను సాధించవచ్చని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. గురువారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయ ఆవరణలో నూతన సంవత్సర సందర్భంగా జాతీయ రోడ్డు భద్రతా మాసం 2026 ప్రారంభోత్సవ బ్యానర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ రోడ్డు భద్రత బ్యానర్ ను విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, రహదారులపై జరుగుతున్న ప్రమాదాలు అనేక కుటుంబాలను తీవ్ర విషాదంలోకి నెట్టుతున్నాయని తెలిపారు. ఇది కేవలం గణాంకాల అంశం కాదని, సమాజంగా మనందరి బాధ్యతగా భావించి మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. 2024 సంవత్సరంలో రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు




కోల్పోయారని, ముఖ్యంగా యువత, ద్విచక్ర వాహనదారులు మరియు పాదచారులు ఎక్కువగా ప్రభావితమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితిలో రోడ్డు భద్రతపై సమగ్ర దృష్టి సారించడం అత్యంత అవసరమని తెలిపారు. ఈ ఏడాది జాతీయ రోడ్డు భద్రతా మాసం నినాదంగా ఎంపిక చేసిన"శిక్షతో భద్రత, సాంకేతికతతో పరివర్తన", రోడ్డు భద్రత సాధనకు ఎంతో ప్రాసంగికమైనదని కలెక్టర్ పేర్కొన్నారు. శిక్షతో భద్రత అనగా ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేయడం ద్వారా ప్రజల్లో బాధ్యతాయుతమైన వాహన చలనం అలవాట్లను పెంపొందించడమని వివరించారు. హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగం తప్పనిసరిగా ఉండాలని, మద్యం సేవించి వాహనం నడపకూడదన్న స్పష్టమైన సందేశం ప్రతి ఒక్కరికి చేరాల్సిన అవసరం ఉందని తెలిపారు.జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ మాట్లాడుతూ సాంకేతికతతో పరివర్తన అనగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి రోడ్డు ప్రమాదాలను ముందుగానే నివారించడమని పేర్కొన్నారు.¬ూ× ఆధారిత కెమెరాలు, స్పీడ్ మానిటరింగ్ వ్యవస్థలు, ప్రమాదకర ప్రాంతాల (బ్లాక్ స్పాట్స్) గుర్తింపు, స్మార్ట్ ట్రాఫిక్ సిగ్నల్స్ వంటి చర్యల ద్వారా రోడ్డు భద్రతను మరింత బలోపేతం చేయవచ్చని వివరించారు. రోడ్డు భద్రత లక్ష్య సాధనకు పోలీస్, ఆర్ & బీ, వైద్య & ఆరోగ్య శాఖ, పంచాయతీరాజ్, మునిసిపల్ శాఖలు, APSRTC, NHAI తదితర అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసం సందర్భంగా జిల్లాస్థాయిలో రోడ్డు ప్రమాదాల తగ్గింపుకు కొలిచే లక్ష్యాలను నిర్దేశించుకొని, జీరో ఫాటాలిటీ దిశగా ముందడుగు వేయాలని కలెక్టర్, ఎస్పీలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప రవాణా అధికారి శివారెడ్డి ఆర్అండ్బి ఎస్ఈ శ్రీధర్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# 2026లో నంద్యాల జిల్లా అభివృద్ధికి సమిష్టి కృషి

## జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా పిలుపు
















**నంద్యాల బ్యూరో, జనవరి 01,(రిపబ్లిక్ న్యూస్):**
ఆంగ్ల నూతన సంవత్సరం 2026 సందర్భంగా గురువారం నంద్యాల జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా సర్వోన్నత అధికారి రాజకుమారి గణియా గారిని జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహశీల్దార్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ తిరిగి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గత సంవత్సరంలో జిల్లాలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల ఫలితాలను గుర్తు చేస్తూ, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా అధికారులు కృషి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు.నూతన సంవత్సరం 2026లో నంద్యాల జిల్లాను అభివృద్ధి పథంలో మరింత ముందుకు తీసుకువెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రజా సంక్షేమం, పారదర్శక పరిపాలన, సమర్థవంతమైన సేవల అందింపు దిశగా ప్రతి అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా పేదలు, బలహీన వర్గాలు, మహిళలు, వృద్ధులు, దివ్యాంగులకు ప్రభుత్వ పథకాల లబ్ధి నేరుగా అందేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. రెవెన్యూ పరిపాలనలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా సత్వర సేవలు అందించాలన్నారు. భూ సమస్యల పరిష్కారం, రీ-సర్వే ప్రక్రియ, భూ హక్కుల పరిరక్షణ, పెన్షన్లు, గృహ నిర్మాణం, ఉపాధి కల్పన వంటి అంశాలలో అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. అలాగే గ్రామీణ అభివృద్ధి, పట్టణ సౌకర్యాల విస్తరణ, తాగునీరు, పారిశుధ్యం, విద్య, వైద్య రంగాల్లో గుణాత్మక మార్పులు తీసుకురావాలని కోరారు.ఆరోగ్యవంతమైన సమాజమే





అభివృద్ధికి పునాది అని పేర్కొన్న జిల్లా కలెక్టర్, ప్రతి ఒక్కరు వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పని చేసే ప్రతి ఉద్యోగి ప్రజలతో సానుకూలంగా మెలిగి, సమస్యలను మానవీయ కోణంలో పరిష్కరించే దృక్పథం కలిగి ఉండాలని హితవు పలికారు. ఈ నూతన సంవత్సరంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అందరూ కలిసికట్టుగా పనిచేస్తే నంద్యాల జిల్లాను అన్ని రంగాల్లో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దవచ్చని కలెక్టర్ విశ్వాసం వ్యక్తం చేశారు. జిల్లాను మరింత అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లే బాధ్యత ప్రతి ఒక్కరిదేనని గుర్తు చేస్తూ, 2026 సంవత్సరం నంద్యాల జిల్లాకు సుభిక్షం, సంక్షేమం, సమగ్ర అభివృద్ధి కలిగిన సంవత్సరంగా నిలవాలని ఆకాంక్షించారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# రాయికల్ విశ్వశాంతి పాఠశాలలో నూతన సంవత్సర వేడుకలు





**రాయికల్ పట్టణం జనవరి01( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం విశ్వశాంతి పాఠశాలలో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు జరిపారు విద్యార్థినీవిద్యార్థులు అందరూ ఈ ఆంగ్ల నూతన కొత్త సంవత్సరానికి కేరింతలతో స్వాగతం పలికారుపాఠశాల ప్రిన్సిపల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ ఈ 2026 మీ జీవితంలో కొత్త వెలుగులు నిండాలని మీ ఆశలు నెరవేరాలని కోరుకుంటున్నానుగడిచిపోయిన ఏడాది నేర్పిన పాఠాలు వచ్చే ఏడాది తీసుకొచ్చే విజయాలుగా మారాలని ఆకాంక్షిస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపారుఈ కొత్త సంవత్సరం మీ ఇంట ఆనందం,



ఆరోగ్యం, సిరిసంపదలతో వెల్లి విరియాలని కోరుకుంటు అలాగే మీ కలలకు రెక్కలు వచ్చిడ 2026లో అవన్నీ నిజం కావాలని ఆకాంక్షిస్తూ మీకు, మీ కుటుంబ సభ్యులకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు2026లో మీకు ప్రతి ఉదయం కొత్త ఉత్సాహంతో మొదలై.. ప్రతి రాత్రి సంతృప్తితో ముగిసే సంవత్సరం కావాలి. నవ్వులు ఎక్కువై, బాధలు తగ్గిపోయే సంవత్సరంగా ఈ 2026 మారాలని కోరుకుంటూ మీ శ్రమకు తగిన ఫలితం, మీ నమ్మకానికి తగిన విజయం ఈ ఏడాది దక్కాలి అని ఆకాంక్షించారుఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత ,విద్యాన్వేష్ మరియు ఉపాధ్యాయులు మహేష్ ,రంజిత్, షారు, వెంకటేష్, సంజన ,రజిత ,మంజుల ,కవిత, సాయి హర్ష ,నిహారిక ,మమత, అనూష,సౌజన్య, స్రవంతి, శ్రీజ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్ర, నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మెదక్ నియోజకవర్గం డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు

**మెదక్ జిల్లా ప్రతినిధి జనవరి 1 ( రిపబ్లిక్ న్యూస్ )**



తెలంగాణ రాష్ట్ర మరియు మెదక్ నియోజకవర్గం ప్రజలందరికీ తెలంగాణ ప్రజలందరికీ నూతన సంవత్సరం -2026 శుభాకాంక్షలు . ఈ నూతన సంవత్సరంలో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరాలని ఆకాంక్షించారు. ఈ కొత్త సంవత్సరంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అన్ని వర్గాల ప్రజలకు చేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కొత్త ఆశలు, కొత్త ఆకాంక్షలతో ఉత్సాహంగా కొత్త సంవత్సరంలోకి అడుగుపెడుతున్న ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండేలా దీవించాలని భగవంతుడిని ప్రార్థించారు. తెలంగాణ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఫలించాలని ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధిలో మెదక్ నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలిపేందుకు నియోజకవర్గ ప్రజలందరి సహాయ సహకారాలు ఉండాలని కోరారు. గ్రామాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు మీ మీ గ్రామాల అభివృద్ధి విషయంలో ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు.ముఖ్యంగా నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతమైన వాతావరణంలో కుటుంబ సభ్యుల మధ్య ఆనందోత్సాహలతో జరుపుకోవాలని సూచించారు.

# మన సంస్కృతి ప్రతిబింబాలు దేవాలయాలు

## రాయికల్ త్రికుటాలయాన్ని సందర్శించినా మేడిపెళ్లి భీమారం మండల విద్యార్థులు

**రాయికల్ పట్టణం జనవరి 01( రిపబ్లిక్ న్యూస్)**



దేవాలయాలు మన సంస్కృతి ప్రతిబింబాలని రాయికల్ మేడిపల్లి భీమారం మండలాలకు చెందిన జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమికోన్నత, ఆదర్శ, కస్తూర్బా తదితర పాఠశాలలో తెలుగు బోధన చేసే పండితులు అన్నారు పాఠశాల సముదాయం సమావేశాల్లో భాగంగా వారు జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో చారిత్రాత్మక కట్టడం గుడికోటను సందర్శించి ఆనాటి శిల్పకళా వైభవాన్ని కొనియాడారుజీవకళ ఉట్టి పడేలా శిల్పాలు చెక్కిన శిల్పులు ధన్యులని పేర్కొన్నారుదాదాపు ఏడు శతాబ్దాల క్రితం క్రీ.శ. 1305 లో త్రికూటాలయం వంటి కళాఖండాన్ని నిర్మించిన లకుమాదేవి కృషిని ప్రస్తుతించారుఆమె అజరామర కీర్తి ని పొందారని అన్నారురాయికల్ కు చెందిన రచయిత స్వర్గీయ వేముల పెర్మాండ్లు రచించిన వరకవి కైరం భూమదాసు కృతులు, వేముల ప్రభాకర్ రచించిన వరకవి భూమాగౌడ్ నవల తదితర పుస్తకాలను జానపద సామెతల ప్రసంగకులు కైరం రమణ తెలుగు పండితులకు అందజేశారు ఈ కార్యక్రమంలో చెరుకు మహేశ్వర శర్మ యం నారాయణ గౌడ్ ఎ.నరేందర్,గాజుల శ్రీనివాస్,కొల సరిత, జ్యోతి, లక్ష్మి, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి క్రాస్ కంట్రీ పోటీలకు అల్లిపూర్ జిల్లా పరిషత్ హైస్కూల్ నుండి శశి ప్రియ ఎంపిక..

--- హెచ్ఎం కిరణ్ వెల్లడి



**రాయికల్ పట్టణం జనవరి 01( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ జిల్లా పరి షత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని శశి ప్రియ రాష్ట్రస్థాయి క్రాస్ కంట్రీ పోటీలకు ఎంపికైశీది కథలాపూర్ మండలం ఉట్పల్లిలో నిర్వహించిన జిల్లాస్థాయి క్రాస్ కంట్రీ పోటీల్లో ఇ బాలికా పాల్గొని రెండు కిలోమీటర్ల విభాగంలో ప్రతిభ కనబరిచి జనవరి2 నా హైదరాబాద్లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలు శశి ప్రియ పాల్గొననున్నట్లు హెచ్ ఎం కిరణ్ పిడి కృష్ణ ప్రసాద్ తెలిపారు శశి ప్రియని ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు

# చౌటాకుర్ గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

- చౌటకుూర్ గ్రామ సర్పంచ్‌పార్కల రామ్ రెడ్డి

**ఆందోల్ ప్రతినిధి జనవరి 1( రిపబ్లిక్ న్యూస్)**



చౌటాకుర్ గ్రామ సర్పంచ్ పార్కల రామ్ రెడ్డి మాట్లాడుతూ 2026 నూతన సంవత్సరంలోకి అడుగు పెడుతున్న ప్రజలకు శుభాకాంక్షలు తెలియపరుస్తూ కులాలకు మతాలకు అతీతంగా 2026 నూతన సంవత్సరంలో అందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా శాంతియుతంగా మంచి వాతావరణంలో అందరూ సోదర భావంతో కలిసిమెలిసి ఉండి చేతోడు వాతోడుగా అందరిలో నేను ఒకడిగా అందరితో కలిసి మెలిసి ఉండి స్నేహ సంబంధంతో నూతన సంవత్సరంలో గ్రామ అభివృద్ధిని బాగుపరచుకోవడంలో క్రియాశీల పాత్ర మన అందరిపై ఉంటది కాబట్టి అందర్నీ కలుపుకొని గ్రామ అభివృద్ధికి తోడ్పడతానని మీ అందరి సహాయ సహకారాలు నాకు ఉండాలని గ్రామ ప్రజల ఆశీర్వాదాలతో ముందుకు నడుస్తానని నన్ను ఎంతో గౌరవంగా చిన్న పెద్దలు అందరు కలిసి సర్పంచిగా నన్ను ఆదరించి గెలిపించిన ప్రజలకు 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియపరుస్తున్నాను

# జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేయించిన.....

## రాయికల్ మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షురాలు లావుడ్యా సంధ్యారాణి సుందర్ నాయక్ .



**రాయికల్ పట్టణం జనవరి01( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ పూల గుచ్చం ఇచ్చి సాల్వాతో సత్కరించి కేక్ కట్ చేయించిన రాయికల్ మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు లావుడ్యా సంధ్యారాణి సుందర్ నాయక్ కేక్ చేయించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ రాయికల్ మండలానికి అన్నివేళల సహకరిస్తానని ఏ అవసరం ఉన్న నాకు తెలపాలని సాధ్యమంతవరకు ప్రభుత్వంతో మాట్లాడి పనులు చేయించగలనని ఈ సందర్భంగా ఆన్నారు ఈ కార్యక్రమంలో బోర్నపల్లి కోల శ్రీనువాస్ అల్లీపూర్ మండల ప్రజా పరిషత్ మజి కోఆప్షన్ నెంబర్ ముఖిద్ తదితరులు పాల్గొన్నారు



# రాయికల్ మండల తహసీల్దార్ కార్యాలయంలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు



**రాయికల్ పట్టణం జనవరి 01( రిపబ్లిక్ న్యూస్)**జగిత్యాల జిల్లా రాయికల్ మండల తాసిల్దార్ కార్యాల యంలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు ఈ సందర్భంగా తాసిల్దార్ నాగార్జున కేక్ కట్ చేసి సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా కట్ చేసిన కేకును ఆర్ఐ దాసరి పద్మయ్య బద్ధి దేవదాస్ రాజలింగం మహిళా సిబ్బంది తాసిల్దార్ కి కేక్ తినిపించి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆరైలు దాసరి పద్మయ్య బద్ది దేవదాస్ సీనియర్ అసిస్టెంట్ రాజలింగం రికార్డ్ ఆఫీస్ అధికారి వినోద్ పలు గ్రామల రెవెన్యూఅధికారులు పాల్గొన్నారు

# మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావని, కల్వకుంట్ల తారక రామారావు ని కలిసిన మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి





**మెదక్ జిల్లా ప్రతినిధి జనవరి ౧ ( రిపబ్లిక్ న్యూస్):**తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రివర్యులు సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు అసెంబ్లీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ గా ఎన్నికైన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి మరియు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం. భారత రాష్ట్ర సమితి పార్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేసిన గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి గారు వారితోపాటు నారాయణఖేడ్ నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు

# తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలు ఫిబ్రవరిలో!!

## ---డ్రాఫ్ట్ ఓటర్ లిస్టు విడుదల చేసిన రాయికల్ మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్



**రాయికల్ పట్టణం జనవరి01( రిపబ్లిక్ న్యూస్)**మున్సిపల్ ఎన్నికలు సందడి అధికారికంగా మొదలైంది ఎన్నికల కమిషనర్ గిరిధర్ సుందర్ బాబు జగిత్యాల జిల్లాలోని జగిత్యాల ధర్మపురి కోరుట్ల మెట్పల్లి రాయికల్ మున్సిపాలిటీల కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో కిలకాఅదేశలు జారీ చేశారు ఈ క్రమంలోనే మున్సిపల్ ఎన్నికలు పీబ్రవరి లో జరుగనున్నాయి వివరాలు ఓటర్ జాబితా తప్పులు లేకుండా చూడాలని జనాభా ప్రతిపాదికనా రిజర్వేషన్లు లెక్క తెల్చాలని స్పష్టమైన ఆదేశాలు అందాయి అని జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ తెలిపారు ఈ సందర్భంగా డ్రాఫ్ట్ ఓటర్ లిస్టు తహసిల్ కార్యాలయం మండల ప్రజా పరిషత్ స్థానిక మున్సిపల్ కార్యాలయంలోమున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్ విడుదల చేసారు తప్పులు ఉంటే ఈనెల 10 లోపు సరి చేసుకోవాలని ఆయన అన్నారు

# సి ఎస్ ఐ చేర్చిలో ఘనంగా నూతన సంవత్సర ప్రార్థనలు







**హత్నూర :01జనవరి 26 (రిపబ్లిక్ న్యూస్ )**
కొన్యాల గ్రాములో వున్నా సీ ఎస్ ఐ చేర్చిలో నూతన సంవత్సర ప్రార్థనలు పాటలతో దేవుడిని స్తుతిహించారు ఘనంగా జరిపారు రెవరెండ్ పాస్టర్ అమూర్తయ్య వాక్య సందేశం ఇచ్చారు వరు మాట్లాడుతు గడచినా కలమంతయు కార్చి కాపాడినందుకు ఆ భగవంతుడికి కృతజ్ఞతలు తెలిపారు పిల్లల డ్యాన్స్ లోతో ఆధారగొట్టారు నూతన ఏడాదిలో అడుగు పెడుతున్నాము ఇక నుండి కూడా మమ్మును కాపాడుము దేశమును మరియు దేశ నాయకులను సంఘమును కాపాడుమని ప్రార్థనలు చేశారు ఇందులో పాల్గొన్నావరు ప్యాస్టేట్ కమిటీ మెంబెర్ను సంఘ పెద్దలు పాల్గొన్నారు వేలం పాటలో పాలంచ ప్రకాష్ మరియు ర్యకం సురేష్ గెలపొందరు

# తాగారు.. ఊగారు!

## కొత్త సంవత్సరం సందర్భంగా మందేసి చిందేసిన భారతీయ యువత




**పూటుగా మద్యం తాగి రోడ్ల మీద హల్‌చల్**

**తూలుతూ తూగుతూ వాంతి చేసుకుంటూ..**

**గుర్గావ్‌లో రోడ్లపై యువతీయువకుల అవస్థలు**

**మందు ఎక్కువై స్పృహకోల్పోయిన పలువురు**

**దేశవ్యాప్తంగా పలు నగరాల్లో ఇవే దృశ్యాలు**

**రాష్ట్రంలో రికార్డుస్థాయిలో మద్యం అమ్మకాలు**

**3 రోజుల్లో దాదాపు రూ.వెయ్యి కోటు**

**హైదరాబాద్‌లో 'ఈగల్' తనిఖీల్లో నలుగురు డీజేలు సహా ఐదుగురికి గంజాయి పాజిటివ్**

**మూడు కమిషనరేట్ల పరిధిలో డ్రంకెన్ డ్రైవ్‌లో 2731 మంది మందుబాబుల పట్టివేత**

**ఏపీలో 3 రోజుల్లో రూ.500 కోట్ల లిక్కర్ సేల్స్**



**(-హైదరాబాద్, సిటీ, అమరావతి)**

ఫూటుగా తాగేశారు! తప్పతాగి తూలుతూ తూగుతూ నడవలేక నానా అవస్థలూ పడ్డారు! ఒళు తెలియనంతగా తాగేసి.. తాగిందంతా లోపల్నుంచి తన్నుకొస్తుంటే వాంతులు చేసుకుంటూ నడిరోడ్లపై సొమ్మసిల్లిపడిపోయారు! ఒకరో ఇద్దరో చేతులు పట్టి నడిపిస్తే తప్ప నడవలేనంతగా తాగారు!! డ్రగ్స్, గంజాయి మత్తులో ఊగిపోయారు!! ఇదీ.. దేశవ్యాప్తంగా యువత నూతన సంవత్సర వేడుకలను జరుపుకొన్న తీరు! ఢిల్లీ నేషనల్ క్యాపిటల్ రీజియన్‌లో భాగమైన గుర్గావ్‌లో, ఇండియన్ సిలికాన్‌వ్యాలీగా పేరొందిన బెంగళూరులో, మన హైదరాబాద్‌లో.. అక్కడా ఇక్కడా అని లేదు.. ఆడా, మగా తేడా లేదు.. దేశవ్యాప్తంగా పలు నగరాల్లో డిసెంబరు 31 అర్ధరాత్రి సమయంలో ఎక్కడ చూసినా ఇవే దృశ్యాలు కనిపించాయి! 'నైట్‌లైఫ్ క్యాపిటల్ ఆఫ్ ద ఢిల్లీ-ఎన్సీఆర్ రీజియన్'గా పేరొందిన గుర్గావ్‌లోని సెక్టార్ 29లో, బెంగళూరులోని కోరమంగళ ప్రాంతంలో పలువురు యువతీయువకులు తూలుతూ నడుస్తున్న దృశ్యాలు, పబ్బుల నుంచి బయటికొచ్చి నడవలేక ఫుట్‌పాత్‌లపై కూర్చుండిపోయిన దృశ్యాలు, తామేం చేస్తున్నారో కూడా తెలియని స్థితిలో ఒళ్లుమరిచి వికృత విన్యాసాలు చేసిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. మద్యం అమ్మకాల్లో తెలంగాణ రికార్డు సృష్టించింది. నూతన సంవత్సరం మొదటి రోజునే.. రూ.700 కోట్ల మద్యం అమ్మకాలు జరిగినట్టు అధికారులు అంచనా వేస్తున్నారు. 2024 డిసెంబరు నెలలో ఎక్సైజ్ శాఖకు వచ్చిన ఆదాయం రూ.3805 కోట్లు కాగా.. 2025 డిసెంబరులో ఆ ఆదాయం ఏకంగా రూ.5051 కోట్లకు చేరింది.ూదీచీ ఛానల్ ఫాలో అవ్వండి2025 డిసెంబరు 29న రూ.283 కోట్ల ఆదాయం రాగా.. 30వ తేదీన రూ.375.71 కోట్లు, 31న రూ.282.20 కోట్ల ఆదాయం వచ్చింది. ఈ మూడు రోజులూ కలిపి దాదాపు రూ.971 కోట్లు. జనవరి 1 అమ్మకాలు కూడా కలిపితే దాదాపు రూ.1671 కోట్లు అవుతుంది! కాగా.. తెలంగాణ వ్యాప్తంగా జరిగిన మద్యం అమ్మకాలు ఒకెత్తయితే.. ఒక్క గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో జరిగిన విక్రయాలు ఒక ఎత్తని, డిసెంబరులో ఈ పరిధిలో రూ. 2,020 కోట్లలో మద్యం విక్రయాలు జరిగాయని ఆబ్కారీ శాఖ అధికారులు తెలిపారు. డిసెంబరు 29, 30, 31 తేదీల్లోనే గ్రేటర్ హైదరాబాద్‌లో రూ. 397 కోట్ల మద్యం విక్రయాలు జరిగినట్లు చెప్పారు. దీనికితోడు.. హైదరాబాద్‌లో పబ్బులు, బార్లు ప్రత్యేక ఆఫర్లతో ఆకట్టుకోగా.. వివిధ సంస్థలు బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, హైటెక్ సిటీ, మాధాపూర్, గచ్చిబౌలి, కొండాపూర్ తదితర ప్రాంతాల్లో ఖాళీ స్థలాల్లో భారీ ఈవెంట్లను నిర్వహించాయి. హైటెక్ సిటీలోని శిల్పారామం ఎదురుగా గల హైటెక్ ఎరీనాలో ఒక ప్రముఖ సంస్థ ఏర్పాటు చేసిన భారీ ఈవెంట్లో యువత వేలాదిగా సందడి చేశారు. అక్కడ పెద్ద ఎత్తున మద్యం పారింది. యువతీయువకులు ఫుల్లుగా తాగి డీజే పాటలకు చిందులేశారు. అటు ఏపీలోనూ నూతన సంవత్సరం సందర్భంగా మద్యం ఏరులై పారింది. డిసెంబరు చివరి మూడురోజుల్లో రూ.543 కోట్ల విలువైన మద్యాన్ని షాపులు, బార్ల లైసెన్సీలు ప్రభుత్వం నుంచి కొనుగోలు చేశారు. అందులో అత్యధిక భాగం డిసెంబరు 31, జనవరి 1 తేదీల్లో విక్రయించారు. కాగా నిరుడు నూతన సంవత్సరం సమయంలో ఏపీలో రూ.331 కోట్ల అమ్మకాలు జరిగాయి.తాగి వాహనాలు నడుపుతూ..న్యూ ఇయర్ సందర్భంగా.. ట్రై కమిషనరేట్ పరొధిలో ట్రాఫిక్ పోలీసులు అడుగడుగునా డ్రంకెన్ డ్రైవ్ తనిఖీ కేంద్రాలను ఏర్పాటు చేశారు. హైదరాబాద్‌లో-120, సైబరాబాద్‌లో 100, రాచకొండలో 100 స్పెషల్ చెక్‌పోస్టులు ఏర్పాటు చేశారు. ఈ తనిఖీల్లో మొత్తం 2731 మంది మందుబాబులు తాగి వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డారు. అలా దొరికిపోయిన 1198 మంది మందుబాబులతో హైదరాబాద్ టాప్‌లో నిలవగా.. సైబరాబాద్‌లో 928 మంది, రాచకొండలో 605 మంది డ్రైంకెన్ డ్రైవ్‌లో పోలీసులకు చిక్కారు. వీరిలో 21-30 ఏళ్ల యువకులే అధికంగా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.గంజాయి మత్తూ..నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఈగల్ బృందాలు నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో డ్రగ్ టెస్టుల్లో నలుగురు డిస్క్ జాకీలు (డీజే) సహా మొత్తం ఐదుగురికి గంజాయి పాజిటివ్‌గా తేలింది. 15 ఈగల్ బృందాలు, 8 ఎక్సైజ్ బృందాలు, స్థానిక పోలీవీసలు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించిన ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టాయి. పబ్బులు, రిసార్టులు, ఫామ్ హౌసుల్లో జరుగుతున్న వేడుకల్లో నిషేధిత గంజాయి, మత్తు పదార్థాలు వినియోగిస్తున్నారన్న సమాచారం వచ్చినచోట తనిఖీలు చేపట్టారు. 89 మందికి డ్రగ్స్ కిట్లతో పరీక్షలు నిర్వహించగా... వేర్వేరు పబ్బుల్లో డీజే ఆపరేటర్లు శ్రీధర్, డేవిడ్, తన్విర్ సింగ్, డ్రమ్మర్ మణిభూషణ్‌తోపాటు రవికిరణ్ అనే ప్రైవేటు ఉద్యోగికి గంజాయి పాజిటివ్ వచ్చింది. ఈగల్ సిబ్బంది వీరిని అదుపులోకి తీసుకున్నారు.మద్యం అమ్మకాల్లో తెలంగాణ టాప్‌నిమిషానికి 95 మద్యం సీసాల అమ్మకం93 సీసాలతో 2వస్థానంలో ఏపీనూతన సంవత్సర వేడుకల సందర్భంగా దేశవ్యాప్తంగా మద్యం అమ్మకాల్లో.. తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఏపీ తొలి రెండు స్థానాల్లో యూపీకి చెందిన ఆర్థిక సేవల సంస్థ 'ఫింటెలెక్ట్ ఇండియా' తెలిపింది. ఆ గణాంకాల ప్రకారం.. తెలంగాణలో న్యూ ఇయర్ నేపథ్యంలో నిమిషానికి 95 మద్యం సీసాలు అమ్ముడుపోగా, 93 సీసాలతో ఏపీ రెండో స్థానంలో ఉంది. తర్వాతి స్థానాల్లో కర్ణాటక (74), మహారాష్ట్ర (41), ఉత్తరప్రదేశ్ (28), ఢిల్లీ (28), రాజస్థాన్ (22) ఉన్నాయి.

# బంగలాలో హిందువులపై ఆగని దాడులు

## మతోన్మాదుల దాడిలో తీవ్రంగా గాయపడ్డ మరో వ్యక్తి




ఢాకా,జనవరి1: బంగ్లాదేశ్‌లో హిందువులపై మారణకాండలు ఆగటం లేదు. కొంతమంది మతోన్మాదులు టార్గెట్ చేసి మరీ హిందువులపై దాడులు చేసి చంపేస్తున్నారు. నెలలో నలుగురు హిందువులపై దాడులు జరగటం అక్కడి హిందువులను తీవ్రంగా భయపెడుతోంది. డిసెంబర్ 16వ తేదీన ఓ బట్టల ఫ్యాక్టరీలో పని చేస్తున్న దీపు చంద్రదాస్ అనే యువకుడు మతోన్మాదుల దాడికి గురయ్యాడు. అతడితో పాటు పని చేస్తున్న వారే దారుణానికి ఒడిగట్టారు. కొట్టి చంపేసి, చెట్టుకు వేలాడదీసి కాల్చేశారు. దైవ దూషణకు పాల్పడ్డాడని ఆరోపిస్తూ ఈ ఘోరం చేశారు. ఈ సంఘటన జరిగిన వారం రోజులకే రాజ్‌భరీలోని హోసయ్‌దంగ గ్రామానికి చెందిన 29 ఏళ్ల అమ్రిత్ మండల్ అలియాస్ సామ్రాట్ అనే యువకుడిని మతోన్మాదులు దారుణంగా కొట్టి చంపేశారు. దొంగతనాలకు పాల్పడుతున్నాడని ఆరోపిస్తూ ఈ ఘోరానికి ఒడిగట్టారు. 29వ తేదీన సైల్‌హెట్ సదర్ కాదిర్‌పురకు చెందిన భజేంద్ర బిశ్వాస్ అనే 40 ఏళ్ల వ్యక్తి తనతో పాటు పని చేసే యువకుడి చేతిలో ప్రాణాలు కోల్పోయాడు. ఆ యువకుడు భజేంద్రను తుపాకితో కాల్చి చంపేశాడు. పొరపాటున తుపాకీ పేలటంతో ఈ దారుణం జరిగిందని పోలీసులకు చెప్పాడు. మూడు సంఘటనల నుంచి తేరుకోక ముందే మరో సంఘటన జరిగింది. డిసెంబర్ 31వ తేదీన ఖోకన్ దాస్ అనే హిందూ వ్యక్తి మతోన్మాదుల దాడిలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రి పాలయ్యాడు. ఆస్పత్రి బెడ్‌పై ప్రాణాలతో పోరాడుతూ ఉన్నాడు. షరియాత్పూర్ జిల్లాలో ఈ దారుణం చోటుచేసుకుంది. నిన్న రాత్రి ఖోకన్ దాస్ ఇంటికి వెళుతూ ఉన్నాడు. ఈ నేపథ్యంలోనే ఓ గ్యాంగ్ అతడిపై కత్తులతో దాడి చేసింది. విచక్షణా రహితంగా పొడిచేసింది. తర్వాత అతడిపై గ్యాంగ్ సభ్యులు కిరోసిన్ పోసి నిప్పంటించారు. అక్కడినుంచి పారిపోయారు. స్థానికులు అతడ్ని గుర్తించి ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అతడి పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

# న్యూయార్క్ సిటీ మేయర్‌గా మామ్‌దానీ ప్రమాణం

## ఖురాన్ చేతపట్టి ప్రమాణం చేసిన జోహ్రాన్

న్యూయార్క్,జనవరి1: అమెరికాలోని న్యూయార్క్ సిటీ మేయర్‌గా జోహ్రాన్ మామ్‌దానీ బుధవారం రాత్రి ప్రమాణ స్వీకారం చేశారు. చరిత్రాత్మకమైన మన్‌హట్టన్ సబ్‌వే స్టేషన్ వద్ద ప్రమాణ స్వీకారం చేశారు. ఖురాన్ గ్రంథంపై చేయి వేసి ఆయన ప్రమాణం చేశారు. మేయర్‌గా ప్రమాణ స్వీకారం చేపట్టడాన్ని గౌరవంగా, జీవితకాల అవకాశంగా భావిస్తున్నట్లు మామ్‌దానీ తెలిపారు. న్యూయార్క్ అటార్నీ జనరల్ లెటిటా జేమ్స్ ప్రమాణం చేయించారు. న్యూయార్క్ సిటీకి తొలి ముస్లిం మేయర్‌గా మామ్‌దానీ నిలిచారు. ఓల్డ్ సిటీ హాల్ సబ్‌వే స్టేషన్ వద్ద ప్రమాణస్వీకార కార్యక్రమం జరగడం గమనార్హం. భారతీయ మూలాలు ఉన్న మామ్‌దానీ ఆఫ్రికాలో జన్మించారు. న్యూయార్క్ సిటీకి మేయర్‌గా అతిపిన్న వయస్కుడిగా రికార్డు క్రియేట్ చేశారు. మామ్‌దానీ వయసు 34 ఏళ్లు. ఫ్రీ చైల్డ్‌కేర్, ఫ్రీ బస్సులు లాంటి ఎన్నికల హామీలు చేశారాయన. ఉగాండా రాజధాని కంపాలాలో మామ్‌దానీ జన్మించారు. ఫిల్మ్‌మేకర్ మీరా నాయర్, మహమూబ్ మామ్‌దానీ దంపతులకు ఆయన పుట్టారు. జోహ్రాన్ ఏడేళ్ల వయసు ఉన్నప్పుడు కుటుంబం న్యూయార్క్‌కు వలస వెళ్లింది. 2018లో అమెరికా పౌరుడిగా ఆయనకు గుర్తింపు వచ్చింది. డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థుల తరపున రాజకీయ ప్రచారం నిర్వహించారు. జోహ్రాన్ భార్య రమా దువానీ.

# నెలరోజుల పాటు రోడ్డు భద్రతా మాసోత్సవాలు

## పోస్టర్‌ను ఆవిష్కరించిన పొన్నం




యాదాద్రి భువనగిరి,జనవరి1: రాష్ట్రంలో నెల రోజుల పాటు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు-2026 కొనసాగుతాయని రోడ్డు రవాణా శాక మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

యాదగిరి గుట్టలో నేటి నుంచి ప్రారంభం కానున్న జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు 2026 పోస్టర్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తెలంగాణలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రతి పౌరుడు రోడ్డు భద్రత మాసోత్సవ అవగాహన సదస్సులో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా విద్యాశాఖ సమన్వయంతో ప్రతి విద్యార్థి దగ్గర, వారి తల్లిదండ్రుల నుండి రోడ్డు భద్రతా నిబంధనలు పాటిస్తామనే హామీ పత్రం తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి పాఠశాల రోడ్ సేఫ్టీ క్లబ్‌లో చేరాలని సూచించారు. భవిష్యత్ అంతా రోడ్ సేఫ్టీ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఈ ప్రయత్నం జరుగుతుందని వివరించారు. నిన్న రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ అధికారులు విడుదల చేసిన నివేదికల్లో అనేక మరణాలు రోడ్డు ప్రమాదాల వల్లే జరుగుతున్నాయని, అందరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని రవాణా శాఖ పక్షాన తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్ హనుమంతరావు , రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# శ్రీశైలంలో న్యూ ఇయర్ రద్దీ

శ్రీశైలం,జనవరి1:శ్రీశైలంమల్లికార్జున స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. నూతన సంవత్సర వేడుకల సందర్భంగా శ్రీశైలం మల్లన్న ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. క్యూ లైన్లు కిక్కిరిసిపోయాయి. గురువారం వేకువజాము నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఆర్జిత సేవలు, అభిషేకాలు నిలిపివేశారు. భక్తులకు అలంకార దర్శనానికి మాత్రమే అనుమతిస్తున్నారు. స్వామివారి దర్శనానికి 3 గంటల సమయం పడుతోంది.

------

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యం

**అమరజీవి జలధారలు' కార్యక్రమంతో నీటి సంరక్షణ**

**గిరిజన గ్రామాల అభివృద్ధికి 'అడవి తల్లి బాట'**

**డిప్యూటి సిఎం కార్యాలయం ప్రకటన విడుదల**



అమరావతి,**జనవరి01,(రిపబ్లిక్ న్యూస్)::**

గ్రామీణ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ప్రజలకు అమోదయోగ్యమైన సంస్కరణలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతూ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా కూటమి సర్కార్ పరిపాలన కొనసాగుతోందని స్పష్టం చేశారు. పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా గ్రామాల్లో రెట్టింపు అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. మౌలిక వసతుల అభివృద్ధి, పరిశుభ్రత, హరిత కార్యక్రమాలు, తదితర అంశాలతో గ్రామీణ ప్రాంతాల్లో సమగ్ర మార్పు తీసుకురావడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఏపీలోని ఐదు జిల్లాల పరిధిలో 'అమరజీవి జలధారలు' కార్యక్రమం ద్వారా నీటి వనరుల సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, సాగునీటి లభ్యత మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. దీని ద్వారా రైతులకు స్థిరమైన ప్రయోజనం చేకూరనుందని వెల్లడించారు. మారుమూల గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేకంగా 'అడవి తల్లి బాట' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. గిరిజన ప్రాంతాలకు రహదారులు, మౌలిక సదుపాయాలు అందించడం ద్వారా విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పుకొచ్చారు. వన్యప్రాణి సంరక్షణలో భాగంగా 'హనుమాన్ ప్రాజెక్టు' ద్వారా అడవులు, జంతు సంపద రక్షణకు చర్యలు చేపట్టామని వెల్లడించారు. ముఖ్యంగా ఏనుగుల బెడదను నియంత్రించేందుకు కుంకీలు, ఏఐ సాంకేతికతను వినియోగిస్తున్నామని తెలిపారు. మానవ ? వన్యప్రాణి సంఘర్షణకు శాశ్వత పరిష్కారం దిశగా ముందడుగు వేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కార్యాలయ అధికారులు పేర్కొన్నారు. ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తూ, ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందేలా తమ పాలన కొనసాగుతోందని తెలిపారు. పరిపాలనా సంస్కరణలతో పాటు సంక్షేమం, అభివృద్ధి రెండింటికీ సమతుల్యత కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. 2025లో పవన్ కల్యాణ్‌కు కేటాయించిన శాఖలపై తనదైన ముద్ర స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహకారం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం, పవన్ కల్యాణ్ కార్యాచరణతో ఏపీ అన్ని రంగాల్లో మంచి ఫలితాలు సాధిస్తుందని చెప్పుకొచ్చారు. గ్రామీణాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్న కూటమి ప్రభుత్వ పాలన రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కార్యాలయ అధికారులు పేర్కొన్నారు.

# కమిన్స్, హేజిల్‌వుడ్, టిమ్ డేవిడ్‌లకు చోటు





## టీ 20 వరల్డ్ కప్‌కు ఆస్ట్రేలియా జట్టు ప్రకటన

### పేస్, స్పిన్ ఆల్‌రౌండర్లతో ఆసీస్ జట్టు


### జనవరి 31 వరకు మార్పులకు అవకాశం

భారత్ – శ్రీలంక వేదికగా జరగనున్న టీ 20 వరల్డ్ కప్ ఆస్ట్రేలియా తమ జట్టును ప్రకటించింది. ఉపఖండ పరిస్థితులను ద ృష్టిలో పెట్టుకుని, స్పిన్ బౌలింగ్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తూ సెలెక్టర్లు జట్టును రూపొందించారు. నెమ్మదైన పిచ్‌లు, టర్న్‌కు అనుకూలమైన పరిస్థితుల్లో రాణించేలా సమతూకంతో కూడిన స్క్వాడ్‌ను ఎంపిక చేసినట్లు స్పష్టంగా కనిపిస్తోంది.టీ20 అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన మిచెల్ స్టార్క్‌కు ప్రత్యామ్నాయాన్ని తీసుకోకపోవడం ఈసారి ఆస్ట్రేలియా వ్యూహంలో పెద్ద మార్పుగా భావిస్తున్నారు. మరోవైపు ఇటీవలే టీ20ల్లోకి అడుగుపెట్టిన కూపర్ కానొలీకి జట్టులో చోటు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. ఇది స్పిన్‌కు తగిన ఆల్‌రౌండ్ ఎంపికలపై ఆస్ట్రేలియా ద ృష్టి పెట్టిందని సూచిస్తోంది.గాయాల నుంచి కోలుకున్న ప్యాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్, టిమ్ డేవిడ్లకు సెలెక్టర్లు అవకాశం ఇచ్చారు. కమ్మిన్స్ ఈ నెలాఖరులో స్కాన్ చేయించుకోనుండగా, దాని ఫలితాల ఆధారంగా అతడి పూర్తి ఫిట్‌నెస్‌పై స్పష్టత రానుంది. హేజిల్‌వుడ్, టిమ్ డేవిడ్ ఇద్దరూ హ్యామ్‌స్ట్రింగ్ గాయాల నుంచి రికవరీ అవుతున్నారు.జట్టు ఎంపిక వెనుక ఉన్న ఆలోచనను సెలక్షన్ కమిటీ చైర్మన్ జార్జ్ బెయిలీ వివరించారు. "ఇటీవల టీ20 ఫార్మాట్‌లో జట్టుకు మంచి విజయ పరంపర ఉంది. శ్రీలంక, భారత్‌లో ఉండే విభిన్న పరిస్థితులకు తగిన సమతూకంతో జట్టును ఎంపిక చేశాం. కమిన్స్, హేజిల్‌వుడ్, టిమ్ డేవిడ్ ఫిట్‌నెస్ పరంగా మంచి దిశలో ఉన్నారు. వరల్డ్‌కప్‌కు వారు అందుబాటులో ఉంటారనే నమ్మకం మాకు ఉంది" అని బెయిలీ తెలిపారు. ఇది ప్రాథమిక స్క్వాడ్ మాత్రమేనని, అవసరమైతే జనవరి 31 వరకు మార్పులకు అవకాశం ఉందని కూడా స్పష్టం చేశారు. వరల్డ్ కప్‌కు ముందు పాకిస్తాన్‌తో జరిగే మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు జట్టును తర్వాత ప్రకటించనున్నట్లు తెలిపారు.ఆస్ట్రేలియా ఫిబ్రవరి 11న కొలంబోలో ఐర్లాండ్‌తో తొలి మ్యాచ్ ఆడుతుంది. ఫిబ్రవరి 13న జింబాబ్వేతో, ఫిబ్రవరి 16న కాండీలో శ్రీలంకతో, ఫిబ్రవరి 20న ఒమన్‌తో తలపడనుంది. గ్రూప్ దశ మ్యాచ్‌లన్నీ శ్రీలంకలోనే జరుగుతాయి. సూపర్ ఎయిట్‌కు అర్హత సాధిస్తే భారత్‌కు ప్రయాణించాల్సి ఉంటుంది.ఆస్ట్రేలియా టీ20 వరల్డ్ కప్ జట్టు మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్‌లెట్, కూపర్ కానొలీ, ప్యాట్ కమిన్స్, టిమ్ డేవిడ్, కామెరూన్ గ్రీన్, నాథన్ ఎల్లిస్, జోష్ హేజిల్ వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మాథ్యూ కుహ్నెమన్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, మాథ్యూ షార్ట్, మార్కస్ స్టోయినిస్, అడమ్ జాంపా.

# సిడ్నీ టెస్టులో గెలిస్తేనే స్టోక్స్-మెక్‌కల్లమ్‌పై నమ్మకం వచ్చేది

● యాషెస్ సిరీస్ ఆఖరి టెస్టు ముందు మైకెల్ వాన్ వ్యాఖ్యలు

ఇంగ్లండ్ క్రికెట్ భవిష్యత్తును నిరయించే మ్యాచ్‌గా సిడ్నీ టెస్టు మారవచ్చని ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైకేల్ వాన్ హెచ్చరించాడు. బాక్సింగ్ డే టెస్టులో వచ్చిన విజయంతో ఇంగ్లండ్ జట్టుకు ఆత్మవిశ్వాసం పెరిగినా, అది పూర్తిస్థాయి టెస్ట్ విజయం కాదని, సిడ్నీలో జరిగే ఆఖరి యాషెస్ టెస్ట్ అసలు పరీక్షగా నిలుస్తుందని ఆయన అభిప్రాయపడ్డాడు.సిరీస్ ఆరంభంలోని తొలి మూడు టెస్టుల్లో ఇంగ్లండ్ దారుణంగా విఫలమై యాషెస్ కోల్పోయింది. అయితే ఎంసీజీలో బౌలర్లకు అనుకూలంగా మారిన పిచ్‌పై ఇంగ్లండ్ రాణించింది. ఆ మ్యాచ్‌లో మొత్తం 36 వికెట్లు పడగా, అన్నీ ఫాస్ట్ బౌలర్లకే దక్కాయి. రెండు రోజుల్లోనే మ్యాచ్ ముగియడంతో అది నిజమైన టెస్ట్ క్రికెట్ కంటే లాటరీలా అనిపించిందని వాన్ వ్యాఖ్యానించాడు.సిడ్నీ టెస్టు ప్రాముఖ్యతను ప్రత్యేకంగా ప్రస్తావించిన వాన్, మెల్‌బోర్న్ విజయం మంచి మోరల్ బూస్ట్ ఇచ్చినా, అది ఇంగ్లండ్ జట్టు నిజమైన పురోగతిని చూపించలేదన్నారు. "ఇది రెండు రోజుల మ్యాచ్ కాకూడదు. ఇక్కడ గట్టి పోరాటం చేసి గెలిస్తేనే స్టోక్స్%--%మెక్కల్లమ్ కాంబినేషన్ నిజంగా ముందుకు వెళ్తుందనడానికి ఆధారంగా ఉంటుంది" అని ఆయన స్పష్టం చేశాడు.ఎంసీజీలో వచ్చిన విజయం 2011 తర్వాత ఆస్ట్రేలియాలో ఇంగ్లండ్ సాధించిన తొలి టెస్ట్ విజయం కావడం గమనార్హం. ఈ గెలుపుతో 5,000 రోజులకు పైగా సాగిన నిరీక్షణకు ఇంగ్లండ్ ముగింపు పలికింది. బ్రెండన్ మెక్కల్లమ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇంగ్లండ్ 45 టెస్టులు ఆడి, 25 గెలిచి 17 ఓడింది.అయితే సిడ్నీలో భారీ ఓటమి ఎదురైతే జట్టు నాయకత్వంపై నిజాయితీగల చర్చలు తప్పవని వాన్ హెచ్చరించాడు. "స్టోక్స్, బాజ్ (మెక్కల్లమ్) కొనసాగుతారని నాకు అనుమానం లేదు. కానీ సిడ్నీలో పూర్తిగా తుడిచిపెట్టుకుపోతే, లోతైన ఆత్మపరిశీలన అవసరం. కొన్ని తప్పులు జరిగాయని అంగీకరించకపోతే ముందుకు వెళ్లడం కష్టం" అని అన్నాడు. అతి వేగంగా మార్పులు చేయడం సరైన మార్గం కాదని, కానీ తప్పులను ఒప్పుకుని పరిపక్వతతో ముందుకు సాగాలని వాన్ సూచించాడు. జట్టు మాటల్లో, ఆటలో మరింత




మెచ్యూరిటీ అవసరమని, అలా చేస్తేనే స్టోక్స్%--%మెక్కల్లమ్ కాంబినేషన్ బలంగా కొనసాగుతుందని అభిప్రాయపడ్డాడు.

# ఔచిత్యం కోసం పోరాడాల్సి వస్తుందో..!

● 2027 వరల్డ్‌కప్ తర్వాత వన్డే ఫార్మాట్ మనుగడ కష్టమే ● టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్

ప్రపంచకప్ తర్వాత వన్డే ఫార్మాట్ మనుగడ, ఔచిత్యం కోసం పోరాడాల్సి వస్తుందని టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ అభిప్రాయపడ్డాడు. ముఖ్యంగా టీమ్‌ఇండియా స్టార్ ప్లేయర్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి దిగ్గజాలు వన్డే ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత ఈ పరిస్థితి తలెత్తుతుందని అన్నాడు. ఓ హిందీ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో అశ్విన్ ఈ వ్యాఖ్యలు చేశాడు."విరాట్, రోహిత్ విజయ్ హజారే ట్రోఫీలో ఆడడం చాలా చర్చకు దారితీసింది. అయితే టీ20 లీగ్‌ల విస్తరణ, టెస్ట్ క్రికెట్‌కు ఇప్పటికే వాటికంటూ ఒక ప్రత్యేక స్థానం ఉంది. 50 ఓవర్ల ఫార్మాట్‌కు ఉన్న విలువ క్రమంగా తగ్గిపోతోంది. 2027 ప్రపంచకప్ తర్వాత వన్డేల భవిష్యత్తుపై నాకు నమ్మకం లేదు. వన్డే ఫార్మాట్ గురించి నేను కాస్త ఆందోళన చెందుతున్నాను. వాస్తవానికి నేను విజయ్ హజారే ట్రోఫీని ఫాలో అవుతున్నాను. కానీ నేను సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీని ఫాలో అయినంతగా విజయ్ హజారే ట్రోఫీని అనుసరించడం కాస్త కష్టంగా ఉంది. అలాగే ప్రేక్షకులు ఏ ఫార్మాట్‌లో క్రికెట్ ను చూడాలనుకుంటున్నారో మనం తెలుసుకోవాలి. టెస్ట్ క్రికెట్‌కు ఇంకా స్పేస్ ఉందని నేను భావిస్తున్నాను. కానీ వన్డే క్రికెట్‌కు మాత్రం స్థానం లేదని నేను గట్టిగా నమ్ముతున్నాను." అని అశ్విన్ తెలిపాడు.కోహ్లీ, రోహిత్ (ఇద్దరూ కలిపి 86 వన్డే సెంచరీలు) రిటైర్ అయిన తర్వాత వన్డే ఫార్మాట్ భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం



చేశాడు అశ్విన్. కోహ్లీ, రోహిత్ విజయ్ హజారే ట్రోఫీలో ఆడుతున్నారని, దాంతో క్రీడాభిమానులు విజయ్ హజారే ట్రోఫీని చూడటం ప్రారంభించారని అన్నాడు. ఏదైనా క్రీడ ఎల్లప్పుడూ వ్యక్తుల కంటే గొప్పదని మనకు తెలుసని, కానీ కొన్నిసార్లు ఈ ఆటగాళ్లు (రోహిత్-కోహ్లీ) ఆటను ఆసక్తిగా మార్చడానికి తిరిగి రావాల్సి ఉంటుందని వ్యాఖ్యానించాడు. "విజయ్ హజారే ట్రోఫీ వాస్తవానికి ఒక దేశీయ పోటీ. దీనిని ఎక్కువ మంది ఫాలో అవ్వరు (చూడరు). కానీ విరాట్, రోహిత్ ఆడుతున్నందున ఈ ట్రోఫీని చూస్తున్నారు. వారు వన్డే ఫార్మాట్‌కు గుడ్ బై చెప్పేస్తే పరిస్థితి ఏంటి. 50 ఓవర్ల క్రికెట్ ఒక అదుతేమైన ఫార్మాట్. ఇన్నింగ్స్‌ను ఎలా చక్కదిద్దాలో తెలిసిన మహేంద్ర సింగ్ ధోనీ వంటి ఆటగాడిని ఈ ఫార్మాట్ స ృష్టించింది. వన్డే ఫార్మాటే ఎంఎస్ ధోని లాంటి ఆటగాళ్లకు అవకాశం కల్పించింది. ధోనీ చివరిలో చెలరేగిపోవడానికి ముందు 10-15 ఓవర్ల పాటు సింగిల్స్ తీసేవాడు. ఇప్పుడు ధోని లాంటి ఆటగాళ్లు లేరు. అలా ఆడాల్సిన అవసరం కూడా లేదు. ఎందుకంటే మీరు రెండు కొత్త బంతులతో ఆడుతున్నారు. సర్కిల్ లోపల ఐదుగురు ఫీల్డర్లతో ఆడుతున్నారు." అని అశ్విన్ గుర్తు చేసుకున్నాడు. అలాగే ఐసీసీ తన క్యాలెండర్‌ను పునర్ పరిశీలించాలని అశ్విన్ కోరాడు. వన్డే ఫార్మాట్ నిరుపయోగంగా మారిందన్నాడు. ప్రతి ఏటా ఆదాయం కోసం ఒక ఐసీసీ టోర్నమెంట్ జరుగుతోందని అన్నాడు. కానీ ఫిఫా ఎలా చేస్తుందో చూడండని పేర్కొన్నాడు. "ఫుట్‌బాల్ లీగ్‌లు (ఈపీఎల్, లా లిగా, సీరీ ఏ, బుండెస్లిగా) జరుగుతున్నాయి. వారు ప్రతి నాలుగేళ్లకు ఒకసారి ప్రపంచకప్‌ను నిర్వహిస్తారు. ప్రపంచకప్ ఒక ప్రతిష్టాత్మక టోర్నమెంట్ కాబట్టి దానికి విలువ ఉంది. అయితే క్రికెట్‌లో మరీ ఎక్కువ ద్వైపాక్షిక సిరీస్‌లు, ఎక్కువ ప్రపంచ కప్‌లు నిర్వహించడం కొంచెం అతిగా అనిపిస్తుంది. రాబోయే టీ20 ప్రపంచకప్‌లో టీమ్ ఇండియా వర్సెస్ యూఎస్‌ఏ, టీమ్ ఇండియా వర్సెస్ నమీబియా వంటి మ్యాచ్‌లు ఒక రకంగా క్రికెట్‌కు ప్రేక్షకులను దూరం చేస్తాయి. నిజంగా వన్డే క్రికెట్‌కు ప్రాముఖ్యం తీసుకురావాలనుకుంటే టీ20 ఎక్కువగా ఆడి ప్రతి నాలుగేళ్లకు ఒకసారి వన్డే ప్రపంచకప్ పెట్టండి." అని అశ్విన్ తన అభిప్రాయాన్ని తెలిపాడు.

# విజయ్ హజారే ట్రోఫీ టోర్నీలో సత్తాచాటాలని చూస్తోన్న గిల్



టీమిండియా టెస్టు, వన్డే సారథి శుబ్‌మన్ గిల్ ఫాంలోకి వచ్చే టైం వచ్చేసిందా. సౌతాఫ్రికాతో ఇటీవల జరిగిన సిరీస్ లలో గిల్‌కు ఆశించిన స్థాయిలో ఆడలేదు. తమ మార్క్ బ్యాటింగ్ ఎక్కడా కూడా కనబడలేదు. అనంతరం గాయాల భారిన పడి రెండో టెస్టుతో పాటు వన్డే సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. ఆ తర్వాత కోలుకుని టీ20 సిరీస్‌కు వచ్చినా అతని బ్యాట్ నుంచి ఆశించిన స్కోర్ రాలేదు. దీంతో అతడ్ని పక్కనబెట్టారు. అయితే ఇప్పుడు మళ్లీ గిల్ ఫాంలోకి వచ్చే అవకాశం వచ్చింది. విజయ్ హజారే ట్రోఫీ తనకు వరంలా మారబోతుంది. విజయ్ హజారే ట్రోఫీ టోర్నీలో సత్తా చాటి తిరిగి ఫామ్‌లోకి రావాలని గిల్ భావిస్తున్నాడు. ఫాం కోల్పోయి అవకాశం కోసం ఎదురుచూస్తున్న స్టార్ ప్లేయర్లంతా విజయ్ హజారే ట్రోఫీలో రాణించి తిరిగి మైదానంలో అడుగుపెట్టాలని తహతహలాడుతున్నారు. ఇందులో భాగంగా రిషభ్ పంత్ ఢిల్లీ టీంకు సారథిగా ఉన్నాడు. ఇక నితీశ్ కుమార్ రెడ్డి ఆంధ్ర జట్టు కెప్టెన్‌గా ఉండగా.. రుతురాజ్ గైక్వాడ్ మహారాష్ట్ర, సరారేజ్ ఖాన్ ముంబై, దేవదత్ పడిక్కల్ కరాటక తరఫున ఇప్పటికే తమ మార్క్ ప్రదర్శన ఇచ్చేస్తున్నారు. ఇక భారత బ్యాటింగ్ దిగ్గజాలు విరాట్ కోహ్లి ఢిల్లీ టీంకు, రోహిత్ శర్మ ముంబై తరఫున ఈ టోర్నీలో రెండేసి మ్యాచ్‌లు పూర్తి చేసుకున్నారు. అభిషేక్ శర్మ సైతం పంజాబ్ తరఫున బరిలోకి దిగాడు. మరోవైపు ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా కూడా విజయ్ హజారే ట్రోఫీలో ఆడుతున్నాడు. జనవరి 6,8వ తేదీల్లో గుజరాత్, సర్వీసెస్ జట్లతో జరిగే మ్యాచ్‌లలో సౌరాష్ట్రకు జడ్డూ ప్రాతినిథ్యం వహించనున్నాడు. ఇక కరాటక తరఫున వికెట్ కీపర్ కేఎల్ రాహుల్ బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యాడు. జనవరి 3, 6 తేదీల్లో త్రిపుర, రాజస్తాన్ జట్లతో ఆడబోతున్నాడు.న్యూజిలాండ్‌తో జరిగే వన్డే సిరీస్ లో కోహ్లి, రోహిత్, గిల్,జడేజా, కేఎల్ రాహుల్ బరిలో దిగనున్నారు. స్వదేశంలో కివీస్‌తో టీమిండియా మూడు వన్డే, ఐదు టీ20లు ఆడనుంది. జనవరి 11న గుజరాత్ లోని వడోదరా స్టేడియంలో తొలి వన్డే జరగబోతుంది.

# రిటైర్మెంట్ ప్రకటించే యోచనలో ఉస్మాన్ ఖవాజా

ఆస్ట్రేలియా క్రికెట్ జట్టులో తనదైన ముద్ర వేసిన సీనియర్ ఓపెనర్ ఉస్మాన్ ఖవాజా అంతర్జాతీయ క్రికెట్ నుంచి వైదొలగాలని యోచిస్తున్నారు. 2026 నాటికి ఆయన ఆట నుంచి విరామం తీసుకునే మొదటి ఆటగాడిగా నిలిచే అవకాశం ఉందని క్రీడా వర్గాల్లో జోరుగా చర్చ సాగుతోంది. వయసు రీత్యా, భవిష్యత్తు ప్రణాళికల ద ృష్ట్యా ఆయన ఈ నిరయం తీసుకోబోతున్నట్లు సమాచారం. ఆస్ట్రేలియా టెస్ట్ క్రికెట్‌లో అత్యంత నమ్మకమైన ఓపెనర్‌గా పేరు తెచ్చుకున్న ఉస్మాన్ ఖవాజా కెరీర్ ముగింపు దశకు చేరుకున్నట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం 37 ఏళ్ల వయసున్న ఖవాజా, రాబోయే ఏడాది లేదా రెండేళ్లలో తన అంతర్జాతీయ కెరీర్‌కు స్వస్తి పలకాలని భావిస్తున్నారు. ముఖ్యంగా 2026లో ఆయన రిటైర్మెంట్ ప్రకటించే అవకాశం ఉందని తాజా నివేదికలు సూచిస్తున్నాయి. ఖవాజా రిటైర్మెంట్ వెనుక ప్రధానంగా పెరుగుతున్న వయస్సు, ఫిట్‌నెస్ సమస్యలు ఉన్నాయి. గత కొన్ని ఏళ్లుగా ఆయన ఆస్ట్రేలియా తరఫున టెస్టుల్లో అదుతేమైన ప్రదర్శన ఇస్తున్నప్పటికీ, యువ ఆటగాళ్లకు అవకాశం ఇవ్వాలనే ఉద్దేశంతో ఆయన తప్పుకోవాలని చూస్తున్నారు. 2025-26లో జరిగే ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్ తర్వాత ఆయన ఆటకు వీడ్కోలు పలికే అవకాశం ఉంది.పాకిస్థాన్‌లో జన్మించి, ఆస్ట్రేలియా జాతీయ జట్టులో కీలక ఆటగాడిగా ఎదిగిన ఖవాజా ప్రయాణం ఎంతో మందికి సూర్తిదాయకం. టెస్టుల్లో 5000కు పైగా పరుగులు చేసిన ఆయన, క్లిష్ట పరిస్థితుల్లో జట్టును ఆదుకోవడంలో సిద్ధహస్తుడు. డేవిడ్ వార్నర్ రిటైర్మెంట్ తర్వాత ఆసీస్ బ్యాటింగ్ లైనప్‌కు ఆయనే ప్రధాన బలంగా నిలిచారు.ఖవాజా ఒకవేళ 2026 ప్రారంభంలోనే రిటైర్ అయితే, ఆస్ట్రేలియా మేనేజ్‌మెంట్ కొత్త ఓపెనర్ కోసం అన్వేషణ ప్రారంభించాల్సి ఉంటుంది. ఇప్పటికే స్టీవ్ స్మిత్‌ను ఓపెనర్‌గా ప్రయోగించిన ఆసీస్, భవిష్యత్తు కోసం శామ్ కొంస్టాస్ వంటి యువ ఆటగాళ్లను సిద్ధం చేస్తోంది. ఖవాజా తన రిటైర్మెంట్‌పై అధికారికంగా ఇంకా ఎటువంటి ప్రకటన చేయనప్పటికీ, అంతర్జాతీయ క్రికెట్ షెడ్యూల్, శారీరక శ్రమను ద ృష్టిలో ఉంచుకుని ఆయన 2026లో వీడ్కోలు పలకడం దాదాపు ఖాయమని తెలుస్తోంది.



# కొందరు నా ఫెయిల్యూర్ కోరుకుంటున్నారు

## రాజాసాబ్ డైరెక్టర్ మారుతి వ్యాఖ్య



సంక్రాంతి బరిలో నిలవనున్న 'ది రాజాసాబ్' ప్రచారంలో మారుతి బిజీగా ఉన్నారు. ప్రభాస్ హీరోగా తెరకెక్కిన ఈ హారర్ కామెడీ చిత్రం జనవరి 9న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. దీని ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో మారుతి ఒక ఆసక్తికర ప్రశ్నకు సమాధానమిచ్చారు. 'మీరు విజయం సాధించకూడదని కొందరు కోరుకుంటున్నారు. ఈ సినిమాకు కూడా ఆదరణ రాకూడదని అనుకుంటున్నారు. వాళ్లు అలా ఎందుకు ఆలోచిస్తున్నారు' అనే ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ.. తాను ఎదిగితే బిజీ అయిపోతానని కొందరు అలా భావిస్తున్నారని అన్నారు. ఎవరి ఇష్టం వచ్చినట్లు వాళ్లు కోరుకుంటారు. పక్కింటి వాళ్లు కారు కొనుక్కుంటే దానికి ఏదైనా అవ్వాలని కోరుకోవచ్చు. ఈర్ష్య, అసూయ మానవ నైజం. నేను విజయం సాధించి ఎదిగితే వాళ్లకు దొరకనేమో అనే భయంతోనే అలా అనుకుంటారు. నేను ఇప్పుడు చిన్న సినిమాల ఈవెంట్లకు వెళ్తున్నాను. ఒకవేళ నాకు భారీ సక్సెస్ వస్తే అలా రానేమో అని వాళ్ల భయం. వాళ్లు అసూయ వల్ల అలా అనుకుంటున్నారు కానీ.. నేను అలా ఆలోచించేవాడిని కాదు. ఈసారి కథ చెబుదామని నా దగ్గరకు వస్తే నేను పట్టించుకోనేమో.. అదే ఫెయిల్ అయితే మనల్ని చూస్తాడని వాళ్లు అనుకుంటున్నారని మారుతి అన్నారు. 'ది రాజాసాబ్' తర్వాత చిన్న సినిమా తీయాలనుకుంటే తీస్తాను. చాలా కథలు ఉన్నాయి. అగ్ర నటుడితో తీశాను కదా.. అన్నీ ఆ స్థాయిలోనే తెరకెక్కించాలి అనే కోరికలు లేవు. నాకు కథ ముఖ్యం. ఏ హీరో సెట్ అవుతారు అనుకుంటే ఆయనతో తీస్తాను. ఎప్పుడూ పని ఉండాలని మాత్రం కోరుకుంటానని చెప్పారు.

# స్పిరిట్ నుంచి ప్రభాస్ లుక్ విడుదల

ప్రభాస్ కథానాయకుడిగా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందుతున్న హైఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ 'స్పిరిట్' నూతన సంవత్సరం సందర్భంగా డార్లింగ్ అభిమానులకు దర్శకుడు సందీప్ అదిరిపోయే గిఫ్ట్ ఇచ్చారు. మూవీలోని ప్రభాస్ లుక్‌ను విడుదల చేశారు. ఇప్పటివరకూ తెరపై చూడని సరికొత్త అవతారంలో

ప్రభాస్ కనిపించారు. ఒళ్లంతా గాయాలతో కమిలిపోయి ఉండగా, బ్యాండ్-ఎయిడ్‌లు కట్టుకుని ప్రభాస్ వెనక్కి తిరిగి నిలబడ్డారు. ఆయన ముందు త్రిప్తి దిమ్రి నిలబడి ఉంది. రా అండ్ రస్టిక్‌గా ఉన్న ఈ పోస్టర్ సినిమాపై అంచనాలను పెంచుతోంది. చూడడానికి 'యానిమల్'లో రణ్‌బీర్ పాత్ర ఛాయలు కనిపిస్తున్నా, ప్రభాస్ కటౌట్ కావడంతో అంతకు మించిన హైఓల్టేజ్ యాక్షన్ చూపించబోతున్నట్లు అర్థమవుతోంది. 'ఇండియన్ సినిమా.. మీ ఆజానుబాహుడు/ఆజానుబాహు'ను చూడండి. హ్యాపీ న్యూఇయర్ 2026' అని సందీప్ వంగా పేర్కొన్నారు. 'మీరు ఇప్పటివరకూ ఉన్న దానిని ప్రేమించారు. ఇక నుంచి మీకు తెలియనిదానితో ప్రేమలో పడండి' అని టీమ్ పేర్కొంది. ఇందులో ప్రభాస్ పోలీస్ ఆఫీసర్‌గా నటించనున్నారు. సినిమా ప్రారంభం సందర్భంగా 'సౌండ్ స్టోరీ' పేరుతో ఓ ఆడియో టీజర్‌ని విడుదల చేసింది చిత్రబృందం. ప్రభాస్ అకాడమీ టాపర్ అయిన ఐపీఎస్ అధికారిగా కనిపించనున్నట్టు తెలుస్తోంది. పోలీసు అధికారి అయినా రిమాండ్ ఖైదీగా జైలుకు వెళ్లాల్సి వస్తుంది. అక్కడ జైలర్‌గా ఉన్న ప్రకాశ్‌రాజ్‌కీ, ప్రభాస్‌కీ మధ్య సంభాషణ టీజర్‌కి ఆకర్షణగా నిలిచింది. పోలీసు కథతో పాటు, మాఫియా నేపథ్యాన్ని కూడా 'స్పిరిట్'లో సందీప్ చూపించబోతున్నారట. ముఖ్యంగా ద్వితీయార్ధంలో ఇందుకు సంబంధించిన సన్నివేశాలు ప్రేక్షకులకు థ్రిల్ పంచుతాయని తెలుస్తోంది. ఇదే కథకు ప్రాణమని, మొత్తం సినిమాను మలుపు తిప్పే ఎపిసోడ్ అవుతుందని అంటున్నారు. దీనిపై స్పష్టత రావాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే. ఇక ఇందులో త్రిప్తి దిమ్రి కథానాయిక. బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్, సీనియర్ నటి కాంచన తదితరులు నటిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా తొమ్మిది భాషల్లో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్టు సినీ వర్గాలు తెలిపాయి. టి - సిరీస్, భద్రకాళి పిక్చర్స్ ప్రొడక్షన్స్ సంస్థలపై ప్రణయ్‌రెడ్డి వంగా, భూషణ్‌కుమార్, క్రిషన్‌కుమార్ నిర్మిస్తున్నారు.




# సంక్రాంతి బ్యూటీకి సక్సెస్ ఖాయమంటున్న ఫ్యాన్స్!

హీరోయిన్ గా ఎంట్రీతోనే హిట్ కొట్టకపోతే ఆ హీరోయిన్ కెరియర్ పుంజుకోవడానికి కొంత సమయం పడుతుంది. అప్పటివరకూ నిదానంగా సినిమాలు చేస్తూ .. సరైన ఛాన్స్ కోసం వెయిట్ చేయవలసిందే. ఈ లోగా వరుస హిట్లతో దూసుకుపోతున్న హీరోయిన్స్ ధాటిని తట్టుకుని నిలబడాల్సిందే. మీనాక్షి చౌదరి ఆ పని చేయడం వల్లనే ఒక్కో మెట్టు ఎక్కుతూ స్టార్ డమ్ ను సొంతం చేసుకుంది. 2026 సంక్రాంతి బరిలో 'అనగనగా ఒక రాజు' సినిమాతో దిగుతోంది. నవీన్ పోలిశెట్టి జోడీగా ఆమె నటించిన ఈ సినిమాతో దర్శకుడిగా 'మారి' పరిచయమవుతున్నాడు.2024 - 2025 ఈ రెండేళ్లు మీనాక్షి చౌదరికి చాలానే హెల్ప్ చేశాయని చెప్పాలి. 2024లో ఆమె ఇక్కడ మహేశ్ బాబు తోను .. కోలీవుడ్ లో విజయ్ తోను సినిమాలు చేసింది. అలాగే దుల్కర్ తో 'లక్కీ భాస్కర్' చేసింది. ఇలా ఒకే ఏడాదిలో ముగ్గురు స్టార్ హీరోలతో చేసిన సినిమాలను తన ఖాతాలో వేసుకుంది. మహేశ్ బాబుతో చేసిన 'గుంటూరు కారం' సినిమా 2024 సంక్రాంతి బరిలో నిలిచి భారీ వసూళ్లను సాధించింది. అలాగే ఈ ఏడాది సంక్రాంతికి ఆమె 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో సంచలన విజయాన్ని అందుకుంది. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో గ్లామర్ పరంగా .. నటన పరంగా కూడా మీనాక్షి మరిన్ని మార్కులు కొట్టేసింది. సంక్రాంతి బ్యూటీగా యూత్ కి మరింత చేరువైంది. అలాంటి మీనాక్షి చౌదరి మళ్లీ ఇప్పుడు 'అనగనగా ఒక రాజు' సినిమాతో 2026 జనవరిలో ఆడియన్స్ ను పలకరించనుంది. గట్టిపోటీ మధ్య ఈ సినిమా విడుదలవుతోంది. సంక్రాంతి సెంటిమెంట్ ఈసారి కూడా ఆమెకి కలిసిరావడం ఖాయమనేది ఫ్యాన్స్ మాట. ఇక చైతూ జోడీగా ఆమె చేస్తున్న 'వృషకర్మ' లైన్లో ఉన్న సంగతి తెలిసిందే.







# సురేందర్‌రెడ్డి దర్శకత్వంలో పవన్ కొత్త సినిమా

కొత్త ఆశలు.. అంచనాలతో సినీ తారలందరూ 2026కు స్వాగతం పలికారు. ఈ న్యూ ఇయర్‌కు పవన్ కల్యాణ్ అభిమానులకు గుడ్‌న్యూస్ చెబుతూ గిఫ్ట్ ఇచ్చారు. ఆయన హీరోగా సురేందర్‌రెడ్డి దర్శకత్వంలో ఒక సినిమా రానున్నట్లు నిర్మాత రామ్ తాళ్లూరి అధికారికంగా తెలిపారు. పవన్ కళ్యాణ్ పేరు పెట్టిన సంస్థ.. జైత్ర రామ్ మూవీస్ బ్యానర్‌పై ఈ సినిమా రానున్నట్లు పోస్టు పెట్టారు. త్వరలోనే దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు వెల్లడించనున్నారు. ఇక ఈ ఏడాది ప్రతిఒక్కరి జీవితాల్లో వెలుగులు నిండాలని, నటీనటుల ఖాతాల్లో హిట్‌లు పడాలని కోరుకుంటూ మూవీ టీమ్స్ కొత్త సినిమా పోస్టర్లను షేర్ చేశాయి. అగ్ర, యువ కథానాయకులకు సంబంధించిన కొత్త సినిమాల అప్‌డేట్‌లు, లుక్స్‌తో సినీ ప్రియులు నెట్టింట పండగ చేసుకుంటున్నారు.

# సైకలాజికల్ హారర్ మూవీ 'హనీ'




నవీన్ చంద్ర, దివ్య పిళ్ళై కీలక పాత్రల్లో నటిస్తున్న లేటెస్ట్ సైకలాజికల్ హారర్ మూవీ 'హనీ'. శేఖర్ స్టూడియోస్ సమర్పణలో క్షుం ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రవి పీట్ల, ప్రవీణ్ కుమార్ రెడ్డి నిర్మాణంలో దర్శకుడు కరుణ కుమార్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. రియల్ లైఫ్‌లో జరిగిన పలు సంఘటనలను ఆధారంగా చేసుకుని రూపొందుతున్న ఈ సినిమా ఇప్పటికే ఆసక్తికరమైన బజ్‌ను క్రియేట్ చేస్తోంది. న్యూ ఇయర్ కానుకగా మేకర్స్ నేడు 'హనీ' మూవీ ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ గ్లింప్స్ విడుదలైనప్పటి నుంచే సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. మూఢనమ్మకాలు, అంధ విశ్వాసాలు, డార్క్ సైకలాజికల్ ఎలిమెంట్స్‌ను కలగలిపి, ప్రేక్షకులను భయపెట్టే విధంగా ఈ సినిమాను తెరకెక్కించినట్లు గ్లింప్స్ ద్వారా స్పష్టంగా తెలుస్తోంది. ముఖ్యంగా రియల్ ఇన్సిడెంట్స్ ఆధారంగా కథను రూపొందించడం సినిమాపై అంచనాలను మరింత పెంచింది. గ్లింప్స్‌లో కనిపించే విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, పాత్రల ప్రవర్తన అన్ని కలిసి ఓ డిస్టర్బింగ్, మిస్టీరియస్ వాతావరణాన్ని క్రియేట్ చేస్తున్నాయి. నవీన్ చంద్ర పాత్ర చాలా డిఫరెంట్ షేడ్స్‌తో ఉండబోతుందని, దివ్య పి÷-లళై క్యారెక్టర్ కథలో కీలక మలుపులు తిప్పబోతుందనే సంకేతాలు గ్లింప్స్‌లో కనిపిస్తున్నాయి. ఈ చిత్రంలో దివి, రాజా రవీంద్ర, బేబీ జయన్ని, బేబీ జయత్రి తదితరులు ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. దర్శకుడు కరుణ కుమార్ గతంలో రియలిస్టిక్ టచ్‌తో కథలను చెప్పిన అనుభవాన్ని ఈసారి హారర్ జానర్‌లో ఎలా చూపించబోతున్నారనే ఆసక్తి ప్రేక్షకుల్లో నెలకొంది.'హనీ' సినిమా ఫిబ్రవరి 6న థియేటర్లలో గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతోంది. హారర్ సినిమాలకి కరెక్ట్ సీజన్‌లో ఈ సినిమా రావడంతో మంచి రెస్పాన్స్ వచ్చే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి.




# సంక్రాంతి బరిలో అనగనగా ఒక రాజు

## అందరూ ఆదరించాలన్న నవీన్ పోలిశెట్టి

'సంక్రాంతి సినిమా అంటేనే వినోదం. అందుకే కడుపుబ్బా నవ్వించే మా 'అనగనగా ఒక రాజు' చిత్రాన్ని పండక్కి విడుదల చేస్తున్నాం. దీన్ని కుటుంబ సమేతంగా చూసి ఆనందించాలని కోరుతున్నాం' అని కథానాయకుడు నవీన్ పొలిశెట్టి అన్నారు. మీనాక్షి చౌదరి జంటగా నటించిన ఈ చిత్రాన్ని మారి తెరకెక్కించారు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. ఈ సినిమా ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా నవీన్ పొలిశెట్టి మాట్లాడుతూ.. 'వరుసగా మూడు విజయాల తర్వాత అదే ఉత్సాహంలో అందరి ముందుకు మరో అదిరిపోయే చిత్రం తీసుకొద్దామనుకున్నా. కానీ, ఓ యాక్సిడెంట్ వల్ల కొన్ని నెలలు చిత్రీకరణకు దూరమయ్యా. మానసికంగా, శారీరకంగా కోలుకోవడానికి చాలా టైమ్ పట్టింది. ఆ సమయంలోనే మా బృందంతో కలిసి 'అనగనగా ఒక రాజు' కథ రాసుకున్నా. గత ఫిబ్రవరిలో చిత్రీకరణ ప్రారంభించా. అందరి ప్రేమతో ఆరు నెలల్లోనే సరదాగా షూట్ పూర్తి చేసేశాం. సినిమా చాలా బాగా వచ్చింది. ఇంతటి వినోదాత్మక చిత్రాన్ని పండక్కి విడుదల చేయడమే కరెక్ట్ అనుకున్నాం. ఒకప్పుడు నేను ఏ హీరోల సినిమాలకైతే థియేటర్లకు వెళ్లి సినిమా చూసేవాడినో.. ఇప్పుడు ఆ అభిమాన హీరోల సినిమాలతో పాటు నా చిత్రం విడుదల కానుండటం సంతోషంగా ఉంది. ఈ పండక్కి విడుదలవుతున్న అన్ని చిత్రాలు విజయం సాధించాలని కోరుకుంటున్నా. ఇన్ని మంచి సినిమాలతో ఈసారి సంక్రాంతి నిజంగానే తెలుగు ప్రేక్షకులకు సినిమా పండగను తీసుకొచ్చింది' అన్నారు. 'ఇదొక మంచి కుటుంబ కథా చిత్రం. దీన్ని అందరూ ఆదరించాలని కోరుతున్నా' అంది నటి మీనాక్షి చౌదరి.